RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
# హైద్రాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in
సంపుటి : 13 సంచిక : 273 | శుక్రవారం, మార్చి 13 2026 | ఎడిటర్ : బట్టు లక్ష్మీనారాయణ. | పేజీలు : 6 వెల : రూ. 5.00
Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupathi, Ananthapuram,Guntur,Nellor,Ongole,kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,

## యుద్ధ డిమాండ్లను అంగీకరించాల్సిందే...

- అప్పుడే యుద్ధ విరమణకు అంగీకరిస్తాం
- ఇరాన్ విషయంలో దుందుడుకు చర్యలు అంగీకరించం
- ప్రపంచానికి తేల్చిచెప్పిన ఇరాన్ నాయకత్వం
- పరస్పరదాడులతో కొనసాగుతున్న ఉద్రిక్తతలు
- రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి
- మరిన్ని దాడులు చేస్తామంటూ ట్రంప్ హెచ్చరికలు


2లో

## హార్మూజ్ జలసంధి మూసే ఉంచుతాం

- అమెరికాపై ప్రతీకార దాడులు ఆగవు
- పొరుగుదేశాలు అమెరికా స్థావరాలు మూసేయాలి
- ఇరాన్ కొత్తనేత మొజ్తబా ఖమేనీ తొలి ప్రకటన
- ప్రసారం చేసిన ఇరాన్ టెలివిజన్


2లో

## యుద్ధ సంక్షోభంలో భారత్ తొలి విజయం

- హర్మూజ్ జలసంధి నుంచి భారత్‌కు చమురు నౌక
- క్షేమంగా ముంబై తీరం చేరుకున్నషెన్‌లాంగ్
- ఇరాన్ పరోక్ష మద్దతుతో తొలి నౌక రాక


వివరాలు 2లో

### త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధనలో
## పోలీస్ శాఖ పాత్ర కీలకం

- పోలీస్ శాఖలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగం
- రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కి రూరల్ అగ్రి రీజియన్ పై దృష్టి
- ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్,మార్చి 12 :** 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధించడమే లక్ష్యంగా రాష్ట్రం ముందుకు పోతున్న క్రమంలో ఈ లక్ష్యసాధనలో పోలీస్ శాఖ పాత్ర కీలకమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మొదట హోంశాఖ తదుపరి మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబుతో కలిసి పరిశ్రమలు, ఐటీ శాఖల ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం పలు సూచనలు చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద సంఖ్యలో పెట్టుబడిదారులు వస్తున్న నేపథ్యంలో శాంతిభద్రతలు కీలకం అన్నారు. ఈ అంశంలో ఏ చిన్న పొరపాటుకు హోంశాఖ అధికారులు, సిబ్బంది అవకాశం ఇవ్వరాదని, ప్రతి కదలిక మీ కనుసన్నల్లో ఉండాలని సూచించారు. విధుల నిర్వహణ క్రమంలో హోంశాఖకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. హైదరాబాద్ నగరం ప్రపంచంలో మేటి నగరంగా ఎదుగుతున్న క్రమంలో వేగంగా పలు సంస్కరణలు చేపడుతున్నామని ఇందులో భాగంగా పోలీస్ మిగతా2లో...

## యాదాద్రీశుడిని దర్శించుకున్న గవర్నర్

- గవర్నర్ శుక్లా దంపతులకు ఘన స్వాగతం
- దర్శనం చేయించి, వేదాశీర్వచనం ఇచ్చిన పండితులు



**యాదాద్రి,మార్చి 12 :** యాదగిరిగుట్టలో కొలువైన శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని తెలంగాణ నూతన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దర్శించుకున్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనం కోసం గురువారం ఉదయం యాదగిరిగుట్టకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతోపాటు ఆయన కుటుంబ సభ్యులు చేరుకున్నారు. మిగతా2లో...



## స్పీకర్ నిర్ణయమే ఫైనల్..

- బిఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు క్లోజ్
- స్పీకర్ నిర్ణయంతో ఏకీభవించిన సుప్రీం
- తదుపరి విచారణ అవసరం లేదని వ్యాఖ్య

**న్యూఢిల్లీ,మార్చి 12 :** తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు విచారణ ఎట్టకేలకు ముగిసింది. రాష్ట్ర రాజకీయాల్లో కొన్నిరోజులుగా తీవ్ర కలకలం రేపిన ఈ కేసు విచారణను గురువారం నాడు సుప్రీంకోర్టు ముగించింది. మిగతా2లో...

## తెలుగు రాష్ట్రాలకు ఎండల నుంచి రిలీఫ్..

- తెలంగాణ, ఏపీకి వర్ష సూచన


2లో

## హైదరాబాద్‌లో నెట్‌ఫ్లిక్స్ స్టూడియో

**ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,మార్చి 12 :** నెట్‌ఫ్లిక్స్‌ను హైదరాబాద్‌కు ఆహ్వానిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ అన్ని అవకాశాలను కల్పిస్తుందని, తమ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు. హైటెక్‌సిటీలోని నెట్‌ఫ్లిక్స్‌కు చెందిన ఐలైన్ స్టూడియోస్ కార్యాలయాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మిగతా2లో...

## 14 నుంచి పదోతరగతి పరీక్షలు

- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- సకాలంలో సెంటర్లకు చేరుకోవాలని సూచన
- ఐదు నిముషాల ఆలస్యానికి అనుమతి




**హైదరాబాద్,మార్చి 12 :** పదో తరగతి వార్షిక పరీక్షలు ఈ నెల 14 నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ మేరకు అధికారులు సకల ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షలు శనివారం ప్రారంభమై.. ఏప్రిల్ 16వ తేదీ వరకు జరుగుతాయి. ఉదయం 9.30 గంటలకు పరీక్షలు ప్రారంభం అవుతాయి. సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. అయితే పరీక్షలకు ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తారు. ఆ తర్వాత వచ్చే వారిని అస్సలు అనుమతించబోరు. అంటే ఉదయం 9:35 గంటల తర్వాత వచ్చే విద్యార్థులను పరీక్షకు అనుమతించబోరు. విద్యార్థులు మిగతా2లో...

## నా... మాట!


నా దేశంలో ఆకలికేకలా అర్తనాధలు
సుప్రభాత గీతాలై వినిపిస్తున్నాయి..
రేషన్ షాపుల కాడ బారులు తీరినా జనాల మొఖంలో కడుపులు మాడిన ఆనవాళ్లే కనిపిస్తున్నాయి..
మధ్యాహ్నం భోజనంలో పురుగులన్నాం తిన్నా, పేద విద్యార్థుల చావుకేకల శబ్దలే
మారుమ్రోగుతున్నాయి!
నూరుతిర్లా నైవేద్యలాంటు దేవుడికి ఆరాగింపు సేవలో ప్రసాదాలు సమర్పిస్తుంటే..
పచ్చడి మెతుకులు లేక,పట్టేడు అన్నం దోరక్కా, ఏందరో పసికందులకు,పౌష్టిక అహారం అందక,
చావు ఒడిలోనే తలదాచుకుంటున్నారు..
అన్నపూర్ణగా పిలువబడే నా దేశం,
ఆకలితో అలమటించే శాపం అభగ్యులకు
ఎవరు ప్రసాదించారు..
అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటూ,
హరెరామా,హరె కృష్ణ వాళ్ళు పెట్టె,
ఐదు రూపాయల భోజనం ఎంతమంది కడుపులునింపి,మానవ సేవే మాధవ సేవా అని భావించే,స్వచ్ఛంద సంస్థలు
నాదేశంలో ఆకలితో అలమటించే అనాధలకు బుక్కెడు బువ్వ పెడుతున్నాయి...

పెద్దపల్లి రాజన్న : 9848174314

### తెలంగాణలో కమర్షియల్
## సిలిండర్ల కొరత

- నేడు చమురు కంపెనీలతో ప్రభుత్వం చర్చలు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,మార్చి 12 :** తెలంగాణలో కమర్షియల్ సిలిండర్ల కొరత వాస్తవమేనని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిత్యం సరఫరా అవుతున్న వంట గ్యాస్ సిలిండర్లలో దాదాపు 86 శాతం డొమెస్టిక్ కనెక్షన్లేనని ఆయన స్పష్టం చేశారు. అలాగే మిగిలిన 14 శాతం మాత్రమే కమర్షియల్ అని వివరించారు. ప్రస్తుతానికి డొమెస్టిక్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి కొరత లేదని తమ శాఖ అధికారులు వెల్లడించారని చెప్పారు. కానీ కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో మాత్రం కొన్ని ఇబ్బందులు ఉన్నాయన్నది వాస్తవమని తెలిపారు. రాష్ట్రంలో వంట గ్యాస్ తాజా పరిస్థితిపై చర్చించేందుకే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు, మిగతా2లో...



RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# యుద్ధ డిమాండ్లను అంగీకరించాల్సిందే...

**టెహ్రాన్,మార్చి 12 :**ఇరాన్ వర్సెస్ ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య యుద్ధం 13వ రోజుకు చేరుకుంది. ఇజ్రాయెల్, అమెరికా దేశాలు సంయుక్తంగా ఇరాన్‌పై మిస్సైల్స్, డ్రోన్లతో దాడులు చేస్తున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటి వరకు 1300 మంది ఇరానీయులు చనిపోయినట్లు తెలుస్తోంది. ఇరాన్ కూడా ఏమాత్రం వెనక్కు తగ్గటం లేదు. రెండు దేశాలపై విరుచుకుపడుతోంది. అరబ్ దేశాలలోని అమెరికా ఎయిర్‌బేస్‌లపై దాడులు చేస్తోంది. యుద్ధం కారణంగా ప్రపంచ దేశాలు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయిల్, గ్యాస్ ఎరువుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక ప్రకటన చేశారు. యుద్ధానికి ముగింపు పలకాలంటే తమ షరతులకు అంగీకరించాల్సిందేనని తేల్చి చెప్పారు. భవిష్యత్‌లోనూ తమ దేశంపై ఎవరూ దాడులు చేయకూడదని అన్నారు. తమ న్యాయపర హక్కులను ప్రపంచం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. పశ్చిమాసియాలో శాంతి, భద్రతలకు ఇరాన్ కట్టుబడి ఉందన్నారు. అయితే, ఇరాన్ భద్రతకు గ్యారెంటీ ఇస్తేనే యుద్ధం ఆపుతామని చెప్పారు. రష్యా అధ్యక్షుడు పుతిన్, పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌తో ఫోన్‌లో మాట్లాడినపుడు కూడా ఇదే విషయం చెప్పామని అన్నారు. ఈ క్రమంలో పశ్చిమాసియా లో ఉద్రిక్తతలు నానాటికీ పెరుగుతున్నాయి. ముఖ్యంగా అమెరికా, దాని మిత్ర దేశాల నౌకలపై ఇరాన్ దాడులు తీవ్రమవుతున్నాయి. తాజాగా ఇరాక్ ప్రాదేశిక జలాల్లో రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి జరిగింది. ఈ ఘటనలో ఓ భారతీయుడు మృతిచెందడం గమనార్హం. పర్షియన్ గల్ఫ్‌లో ఇరాక్ తీరం సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దాడికి గురైన నౌకలను అమెరికాకు చెందిన సేఫ్‌సీ విష్ణు, గ్రీస్‌కు చెందిన జెఫిరోస్‌గా గుర్తించారు. సేఫ్‌సీ విష్ణు నౌక మార్షల్ ఐలాండ్స్ జెండాతో ఉండగా.. జెఫిరోస్‌పై మాల్టా జెండా ఉంది. ఈ నౌకలు తీరంలో చమురు సేకరిస్తుండగా పేలుడు పదార్థాలతో ఉన్న 'సూసైడ్ బోటు' వీటిని ఢీకొట్టినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దీంతో భారీగా పేలుడు సంభవించి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో రెండు నౌకల్లో ఉన్న 38 మంది సిబ్బందిని రెస్క్యూ టీం సభ్యులు కాపాడారు. ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. మృతుడిని భారతీయుడిగా గుర్తించారు. అయితే, అతడి పూర్తి వివరాలు మాత్రం తెలియరాలేదు. ఈ దాడి తమ పనేనని ఇరాన్ (ఎసజీని) ప్రకటించింది. ఈ మేరకు తమ అధికారిక మీడియాలో వెల్లడించింది. ఫిబ్రవరి 28న పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి పర్షియన్ గల్ఫ్, హర్మ్యూజ్ జలసంధి మార్గంలో ప్రయాణించే చమురు నౌకలపై దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే. బుధవారం కూడా మూడు కమర్షియల్ నౌకలపై డ్రోన్ దాడులు జరిగాయి. వీటిల్లో ఓ నౌక థాయ్ జెండాతో భారత్‌కు వస్తుండగా.. యూఏఈ తీరంలో దాడి జరిగింది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబాకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రకారం.. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ అమెరికా డిమాండ్లకు ఒప్పుకోవా లని ట్రంప్ స్పష్టం చేశారు.

# త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధనలో పోలీస్ శాఖ పాత్ర కీలకం

(మొదటి పేజీ తరువాయి)

శాఖలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచాలని సూచించారు. అదేవిధంగా నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర గణనీయంగా ఉంటుంది ఈ నేపథ్యంలో రాష్ట్రంలో సీసీ కెమెరాల వినియోగాన్ని పెద్ద సంఖ్యలో చేపట్టాలని, అవసరమైన చోట మరమ్మతులు చేపట్టాలని చిన్న కదలికను సైతం వేను వెంటనే గుర్తించి నిఘాను పటిష్టం చేసేందుకు సీసీ కెమెరాల వినియోగాన్ని పెంచాలని అందుకు అవసరమైన సహకారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. 2047 త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా లక్ష సాధనలో పబ్లిక్, ప్రైవేట్ మోడల్ అనివార్యమని ఆ విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని పరిశ్రమల శాఖ అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి రూరల్ అగ్రి రీజియన్ ఎకానమీ సమ ప్రాధాన్యత ఇవ్వాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఈ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు, పరిశ్రమలు వచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. మైక్రో, స్మాల్, మీడియం ఇండస్ట్రీస్ లను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలనేది ప్రజా ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. రాష్ట్ర నలుమూలలలోని యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి తో పాటు పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉన్న రంగం అని తెలిపారు.

జీసీసీలతో రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని, ఇదే వేగాన్ని కొనసాగించేందుకు ప్రభుత్వ నుంచి ప్రోత్సాహం కల్పిస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు అన్నారు. డాటా సెంటర్లలో ఎఐ వినియోగాన్నిపెద్ద ఎత్తున చేపట్టాలని మంత్రి శ్రీధర్ బాబుకు సూచించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సివి ఆనంద్, శశాంక డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో నెట్‌ఫ్లిక్స్ స్టూడియో

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మాట్లాడుతూ.. బాల్యం నుంచే తనకు సినిమాలు అంటే ఇష్టం ఇష్టమన్నారు. నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌కు వచ్చిందంటే హాలీవుడ్ నగరానికి వచ్చినట్లే అని సీఎం వ్యాఖ్యానించారు. నెట్‌ఫ్లిక్స్‌తో తన కల నిజం కాబోతోందని వ్యాఖ్యానించారు. నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ విస్తరణకు తమ ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఫోర్త్‌సిటీని నిర్మిస్తున్నామని.. నెట్‌ఫ్లిక్స్ విస్తరణకు కావాల్సిన భూమిని ఫ్యూచర్ సిటీలో ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. నెట్‌ఫ్లిక్స్ కార్పొరేట్ ఆఫీస్‌ను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమానికి పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి డి. శ్రీధర్‌బాబు, సినీనటుడు రానా దగ్గుబాటి, నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ సీఈఓ జెఫ్ షాపిరో, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు హాజరయ్యారు.సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. తనకు సినిమాలపైన ఆసక్తి ఉందని.. తన బాల్యం నుంచి ఇప్పటి వరకు చిత్రరంగంలో అనేక మార్పులు వచ్చాయని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. బాహుబలి, కల్కి, ఆర్‌ఆర్‌ఆర్, అరుంధతి వంటి అత్యున్నత సాంకేతికతతో కూడిన సినిమాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. చెన్నైలో ఉన్న తెలుగు సినిమా రంగాన్ని నందమూరి తారక రామారావు , అక్కినేని నాగేశ్వరరావు హైదరాబాద్‌కు తీసుకువచ్చారని గుర్తుచేశారు. నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్ వచ్చిందంటే హాలీవుడ్ వచ్చినట్లేనని పేర్కొన్నారు. తమ దృష్టి హాలీవుడ్‌పైనేనని తాను గతంలోనే చెప్పానని ప్రస్తావించారు. ప్రపంచంలోని 500 పెద్ద కంపెనీలను తెలంగాణకు తీసుకురావడానికి తాము ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. తెలంగాణలో మీ పెట్టుబడికి పూర్తి రక్షణ ఉంటుందని.. తమ రాష్ట్రం అంటేనే వ్యాపారమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# అసెంబ్లీలో రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు ప్రస్తావిస్తా..?

**● ప్రభుత్వ తీరును ఎండగడతామన్న హరీష్ రావు**



**హైదరాబాద్,మార్చి 12 :** ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగుల పై ముఖ్యమంత్రి కర్కశంగా వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్‌రావు ఆరోపించారు. ఉద్యోగులకు రావలసిన హక్కులను వేడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడడం దురదృష్టకరమని అన్నారు. తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం హరీష్ రావును కలిసి వినతి పత్రం అందచేశారు.ప్రభుత్వ తీరు వల్ల బెన్‌ఫిట్లు, పెన్షన్ బకాయిలు రాక మనోవేదనకు గురై ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని , వందల సంఖ్యలో అనారోగ్యం పాలై ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం బకాయిలు చెల్లించే వరకు ప్రభుత్వాన్ని వదిలి పెట్టబోమని, రిటైర్డ్ ఉద్యోగుల పోరాటానికి బీఆర్‌ఎస్ అండగా అంటుందని, అసెంబ్లీ వేదికగా నిలదీస్తామని భరోసా ఇచ్చారు. రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లించకపోవడానికి కారణం డబ్బులు లేక కాదు. ముఖ్యమంత్రికి మనసు రాక అని పేర్కొన్నారు. మూసీ బ్యూటిఫికేషన్ కోసం లక్షన్నర కోట్లు, ఫ్యూచర్ సిటీ కోసం లక్ష కోట్లు, అందాల పోటీల కోసం వందల కోట్లు, తన సోకుల కోసం నిర్వహించే ఫుట్‌బాల్ మ్యాచ్‌కు 100 కోట్లు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీస్ కోసం వందల కోట్లు, వివిధ రాష్టాల్లో వందల కోట్లతో పత్రిక ప్రకటనలు ఇచ్చే రేవంత్ రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు చెల్లించక పోవడం దారుణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 98 వేల కోట్లకు టెండర్లు పిలిచారని, బడా కాంట్రాక్టర్లకు 40 వేల కోట్లు చెల్లించారని , కానీ ఉద్యోగులకు చెల్లించాల్సిన జీతాలు, బెనిఫిట్స్ కోసం మాత్రం డబ్బులు ఇవ్వడం లేదని ఆరోపించారు. కమీషన్లు రావు కాబట్టి వీరికి బకాయిలు చెల్లించడం లేదని దుయ్యబట్టారు. అసెంబ్లీ సమావేశాల్లో సమావేశాల్లో రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు, చెల్లించాల్సిన బకాయిలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరారు.

# 16 నుంచి ఒంటిపూట బడులు

(మొదటి పేజీ తరువాయి)

మధ్యాహ్నం 12:30 గంటలకు భోజనం వడ్డించిన తర్వాత విద్యార్థులను ఇంటికి పంపిస్తారు. టెన్త్ ఎగ్జామ్స్ జరిగే స్కూళ్లలో షెడ్యూల్ మారుతుంది. అక్కడ మధ్యాహ్నం 1:00 గంట నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఒంటిపూట బడులు నిర్వహిస్తారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా యధావిధిగా ప్రత్యేక తరగతులు కొనసాగుతాయి. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం.. ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు విద్యార్థులకు వేసవి సెలవులు ఉండనున్నాయి. తిరిగి 2026-27 విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి ప్రారంభం కానుంది. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది.

# 14 నుంచి పదోతరగతి పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 సెంటర్లు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ బడుల్లో 1,582 సెంటర్లు, ప్రైవేట్ బడుల్లో 1,094 సెంటర్లు ఏర్పాటు చేశారు. ఈ సారి 5,17,727 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు. పరీక్షల సందర్భంగా సెల్‌ఫోన్ల వినియోగంపై అధికారులు కఠిన ఆంక్షలు విధించారు. పరీక్ష కేంద్రాలను 'నో సెల్‌ఫోన్' జోన్లుగా ప్రకటించారు. పరీక్ష సిబ్బంది, స్కాడ్ సహా ఇతర అధికారులందరికీ ఈ నిబంధనలు వర్తిస్తాయి. తనిఖీలకు వచ్చే అధికారులు సైతం సెల్‌ఫోన్లు తీసుకెళ్లరాదు. వీరు తమ సెల్‌ఫోన్లను గది బయటే పెట్టాల్సి ఉంటుంది. ఎవరొచ్చినా తనిఖీలు చేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తారు. ఒకవేళ ఎవరైనా ఈ నిబంధనలు ఉల్లంఘించి సెల్‌ఫోన్లతో విధులకు హాజరైతే వారిని సస్పెండ్‌చేస్తారు. పేపర్ లీకేజీలకు పాల్పడితే ఉద్యోగం నుంచి తొలగిస్తారు. పరీక్షలు జరుగుతుండగానే మూల్యాంకనం కూడా ప్రారంభం అవుతంది. ఈ నెల 14 నుంచి పదో తరగతి పరీక్షలు జరుగనుండగా, ఏప్రిల్ 1 నుంచి జవాబపత్రాల మూల్యాంకనం జరుగనున్నది.

# తెలంగాణలో కమర్షియల్ సిలిండర్ల కొరత

(మొదటి పేజీ తరువాయి)

చమురు కంపెనీల ప్రతినిధులతో శుక్రవారం సమీక్షిస్తామని మంత్రి ఉత్తమ్ వివరించారు. రాష్ట్రంలో రోజూ ఎన్ని కమర్షియల్ సిలిండర్లు అవసరం, సరఫరా ఏ మేరకు ఉంది, గ్యాస్ కొరతకు గల కారణాలు, అందుకు అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలతోపాటు ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టేందుకున్న మార్గాలన్నింటిపై చర్చించనున్నట్లు మంత్రి ఉత్తమ్ వివరించారు. అలాగే పూర్తి వివరాలతో రావాలని ఆయిల్ కంపెనీల ప్రతినిధులతోపాటు అధికారులకు సమాచారం ఇచ్చామన్నారు. పరిస్థితి చేయి దాటి పోకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ వెల్లడించారు.రో వైపు.. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య భీకర పోరు కొనసాగుతోంది. దీని ప్రభావంతో దేశవ్యాప్తంగా గ్యాస్, చమురుకు తీవ్ర కొరత ఏర్పడింది. గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని కేంద్రం చెబుతున్నప్పటికీ.. వాస్తవ పరిస్థితి మాత్రం పూర్తి భిన్నంగా ఉంది. తెలంగాణలో వంట గ్యాస్ సిలిండర్ల సరఫరాకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. దాంతో హోటళ్లు, హాస్టల్స్, మెస్‌లకు అవసరమైన మేర కమర్షియల్ సిలిండర్ల సరఫరా లేకపోవడంతో నగరంలో చాలా ప్రాంతాల్లో అవి మూతపడ్డాయి. ఈ నేపథ్యంలో గ్యాస్ సిలిండర్ల కొరత నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందుకోసం శుక్రవారం వివిధ శాఖల ఉన్నతాధికారులతో పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించనున్నారు.

# హోర్ముజ్ జలసంధి మూసే ఉంచుతాం

**టెహ్రాన్,మార్చి 12 :** ఇరాన్ అమరవీరుల ప్రతీకారం తీర్చుకుంటామని ఆ దేశ కొత్త సుప్రీం నాయకుడు మోజ్తాబా ఖమేనీ ప్రతిజ్ఞ చేశారు. ఈ ప్రాంతంలోని అమెరికా స్థావరాలను మూసివేయాలని పిలుపునిచ్చారు. హోర్ముజ్ జలసంధిని మూసేస్తామని స్పష్టం చేశారు. సుప్రీం లీడర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మోజ్తాబా ఖమేనీ తొలిసారి బహిరంగ సందేశాన్ని గురువారం విడుదల చేశారు. గల్ఫ్ ప్రాంతంలో కొనసాగుతున్న సంఘర్షణ నేపథ్యంలో అమెరికా, హోర్ముజ్ జలసంధిపై కఠినమైన వైఖరిని ప్రస్తావించారు. 'ఈ ప్రాంతంలోని అన్ని అమెరికా స్థావరాలను వెంటనే మూసివేయాలి, లేకపోతే వాటిపై దాడి కొనసాగుతుంది' అని హెచ్చరించారు.కాగా, దాడుల్లో గాయపడి ఇప్పటి వరకు బయటకు కనిపించని సుప్రీం లీడర్ మోజ్తాబా ఖమేనీ ప్రకటనను ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్‌లో ఒక ప్రెజెంటర్ వినిపించారు. హోర్ముజ్ జలసంధి మూసివేత కొనసాగించాలని ఒక లెవరేజ్ సాధనంగా అది ఉండాలని ఆయన అన్నారు. పొరుగు దేశాల పట్ల ఇరాన్ విధానం సహకారంగా ఉంటుందని చెప్పడానికి ప్రయత్నించారు. 'ప్రాంతీయ దేశాలతో స్నేహపూర్వక సంబంధాలకు ఇరాన్ మద్దతు ఇస్తుంది. కానీ అమెరికన్ దళాలకు ఆతిథ్యం ఇవ్వకుండా వారిని హెచ్చరిస్తుంది' అని పేర్కొన్నారు.మరోవైపు ఇరానియన్ల రక్తానికి ప్రతీకారం తీర్చుకోవడానికి తాము వెనుకాడబోమని మోజ్తాబా ఖమేనీ స్పష్టం చేశారు. స్కూల్‌పై క్షిపణి దాడిలో సుమారు 110 మంది పిల్లలతో సహా168 మంది మరణించిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ పోరాటాన్ని ఆయన ప్రశంసించారు.

# యుద్ధ సంక్షోభంలో భారత్ తొలి విజయం

**ముంబై,మార్చి 12 :** అమెరికా, ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య యుద్ధం నేపథ్యంలో మధ్యప్రాచ్యంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. అయితే ఇరాన్ ఆధీనంలోని హోర్మ్యూజ్ జలసంధిని ఒక ఆయిల్ ట్యాంకర్ సురక్షితంగా దాటింది. క్షిపణులు, డ్రోన్ దాడుల నుంచి తప్పించుకుని భారత్ చేరుకున్నది. లైబీరియా జెండా కలిగిన చమురు ట్యాంకర్ షెన్‌లాంగ్ సూయెజ్‌మాక్స్ బుధవారం ఉదయం ముంబై పోర్ట్‌కు చేరుకున్నది. మార్చి 1న సౌదీ అరేబియాలోని రాస్ తనురా ఫిష్‌యార్డ్ నుంచి ఇది బయలు దేరింది. 1,35,335 మెట్రిక్ టన్నుల క్రూడ్ ఆయిల్‌ను భారత్‌కు దిగుమతి చేసింది. కాగా, ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో కీలకమైన హోర్మ్యూజ్ జలసంధిపై ఇరాన్ ఆంక్షలు విధించింది. తమ అనుమతి లేకుండా ఈ మార్గంగుండా వెళ్లే నౌకలపై దాడులు చేస్తామని హెచ్చరించింది. దీంతో హోర్మ్యూజ్ జలసంధికి ఇరువైపులా అనేక ఆయిల్ ట్యాంకర్లు, కార్గో షిప్‌లు నిలిచిపోయాయి.మరోవైపు అమెరికాతో సహా పలు దేశాలకు చెందిన కొన్ని ఆయిల్ ట్యాంకర్లపై ఇరాన్ క్షిపణులతో దాడులు చేసింది. ఇలాంటి యుద్ధ పరిస్థితుల్లో లైబీరియా ఆయిల్ ట్యాంకర్ చాకచక్యంగా హోర్మ్యూజ్ జలసంధిని దాటింది. ముంబై పోర్ట్‌లోని జవహర్ ద్వీప్ టెర్మినల్‌కు బుధవారం ఉదయం సురక్షితంగా చేరుకున్నది. దేశంలో చమురు సంక్షోభం నెలకొన్న తరుణంలో తొలి ఆయిల్ ట్యాంకర్ భారత్ చేరడం ఊరట నిచ్చింది.

# స్పీకర్ నిర్ణయమే ఫైనల్..

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణీత గడువులోగా నిర్ణయం తీసుకోవాలని చెప్పినా.. స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేటీఆర్, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ గురువారం విచారణకు రాగా విచారణ కొనసాగించాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్‌ఎస్ దాఖలు చేసిన పిటిషన్లపై సుదీర్ఘ విచారణ అనంతరం ఉన్నత న్యాయస్థానం తుది తీర్పు వెలువరించింది . ఈ కేసును జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించగా.. స్పీకర్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై తెలంగాణ స్పీకర్ ఇప్పటికే విచారణ జరిపి, తగిన నిర్ణయం తీసుకున్నారని ఆయన కోర్టుకు వివరించారు. దీంతో ఈ సమస్య సభాపతి కార్యాలయంలోనే ముగిసిందన్నారు. సింఘ్వీ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. ఈ వ్యవహారంపై స్పీకర్ ఇప్పటికే తుది నిర్ణయం తీసుకున్నందున విచారణ కొనసాగించాల్సిన అవసరం లేదని భావించింది. దీంతో కోర్టు విచారణ ముగిసినట్లేనని వెల్లడించింది. స్పీకర్ ఆదేశాలను రెండు రోజుల్లో అధికారికంగా ప్రచురించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఆ తరువాత పిటిషనర్లకు కావాల్సిన డాక్యుమెంట్లను కూడా నాలుగు రోజుల్లో అందజేయాలని సూచించింది. దీంతో 10 మంది ఎమ్మెల్యేలకు సభాపతి క్లీన్ చిట్ ఇచ్చినట్లైంది. ఈ వ్యవహారంలో పదిమంది బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలకు ఊరట దక్కింది. అయితే పోరాడిన బిఆర్‌ఎస్‌కు మాత్రం న్యాయం దక్కలేదని ఆ పార్టీ నేతలు వ్యాఖ్యానించారు. స్పీకర్ తీర్పుపై ఇష్టపికే బిఆర్‌ఎస్ తన నిరసన తెలియచేసింది. స్పీకర్ తీర్పును సవాల్ చేస్తామన్న బిజెపికి కూడా ఈ తీర్పుతో ఇక అవకాశం లేనట్లుగానే భావించాలి.

# తెలుగు రాష్ట్రాలకు ఎండల నుంచి రిలీఫ్..

**అమరావతి,మార్చి 12 :**పెరుగుతున్న ఎండలతో అల్లాడుతున్న తెలంగాణకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) గుడ్‌న్యూస్ చెప్పింది. ఎండల నుంచి రాబోయే రోజుల్లో స్వల్ప ఉపశమనం కలగనుందని తెలిపింది. ఈ నెల 15, 16 తేదీల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు పడతాయని వెల్లడించింది. ఈ నెల 23 వరకు అనేక జిల్లాల్లో ఇలాంటి పరిస్థితే ఉండొచ్చని ఐఎండీ వివరించింది.ఐఎండీ ప్రకారం.. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడతాయి. తూర్పు, ఉత్తర తెలంగాణలలో ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అలాగే ఈదురు గాలులతోపాటు, భారీ వర్షపాతం కూడా నమోదవ్వొచ్చు. పెరుగుతున్న సగటు ఉష్ణోగ్రతలతోపాటు తేమశాతం పెరగడం కూడా ఈ మార్పులకు కారణాలుగా వాతావరణ నిపుణులు చెబుతున్నారు. అయితే, వర్షాలు పడేవరకు ఎండల ప్రభావం ఎక్కువగానే ఉండనుంది. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. ఈ నెల 14 వరకు ఎండల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. మరోవైపు, అకాల వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రంగారెడ్డి, ఆదిలాబాద్, కరీంగనర్, మహబూబ్ నగర్ జిల్లాలపై ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుందని, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.తెలంగాణతోపాటు ఏపీలో కూడా ఇదేరకమైన వాతావరణం ఉండనుందని ఐఎండీ సైంటిస్టులు అంటున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాతావరణ ప్రభావంతో కోస్తా తీరంలో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో ఈ నెల 15 నుంచి 17 వరకు వాతావరణం చల్లగా ఉండి, పలు చోట్ల వర్షాలు పడే అవకాశం ఉంది.

# యాదాద్రీశుడిని దర్శించుకున్న గవర్నర్

(మొదటి పేజీ తరువాయి)



ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గర్భాలయంలో స్వామి అమ్మవార్లకు గవర్నర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతోపాటు ఆయన కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం ఇచ్చారు. ఆ తర్వాత వారికి ఆలయ ఈవో భవానీ శంకర్ స్వామివారి జ్ఞాపికతోపాటు ప్రసాదాన్ని అందజేశారు. గవర్నర్ రాక సందర్భంగా యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు. తెలంగాణ నూతన గవర్నర్‌గా శివ ప్రతాప్ శుక్లా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాద్ లోక్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్‌గా ప్రతాప్ శుక్లా చేత తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణ స్వీకారం చేయించిన సంగతి తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులతోపాటు ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

హైద్రాబాద్ ఎస్టేట్

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

తెలుగు దిన పత్రిక

# ఎన్‌పీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా గవ్వల భరత్ కుమార్


**– పార్టీని బలోపేతం చేసి యువతను రాజకీయాల్లోకి ఆహ్వానించాలని పార్టీ జాతీయ అధ్యక్షులు, మేఘాలయ సీఎం కొంట్రాడ్ సంగ్మా సూచన**



**హైదరాబాద్, మార్చి 12:**నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్ పీపి) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా గవ్వల భరత్ కుమార్‌ను పార్టీ జాతీయ నాయకత్వం నియమించింది. ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాలకు ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసిన ఆయన సేవలను గుర్తించి ఈ కీలక బాధ్యతలను అప్పగించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.
తెలంగాణలో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తరించి ప్రజలకు చేరువ చేయడంలో గవ్వల భరత్ కుమార్ కీలక పాత్ర పోషిస్తారని పార్టీ నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. ముఖ్యంగా యువతను రాజకీయాల్లోకి తీసుకురావడంలో ఆయన చేసిన కృషి ప్రత్యేకంగా గుర్తింపు పొందింది.
గవ్వల భరత్ కుమార్ గతంలో బీసీ జాతీయ సంక్షేమ సంఘంలో కీలక బాధ్యతలు నిర్వహించారు. అలాగే బీసీ యువజన సంఘం, బీసీ విద్యార్థి సంఘాల్లో నాయకత్వం వహిస్తూ బీసీ వర్గాల హక్కుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు. యువత సమస్యలపై నిరంతరం స్పందిస్తూ పలు ఉద్యమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గవ్వల భరత్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన నేషనల్ పీపుల్స్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మేఘాలయ ముఖ్యమంత్రి కొంట్రాడ్ సంగ్మా, జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు జేమ్స్ సంగ్మా, జాతీయ ప్రధాన కార్యదర్శి పక్నా బాగే, జాతీయ యువజన సంఘం అధ్యక్షులు నీఖా నంక్ల తదితర నేతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
రాష్ట్రంలో పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని ఆయన తెలిపారు. తెలంగాణలో పార్టీ అభివృద్ధి కోసం అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ముందుకు సాగుతామని, ముఖ్యంగా యువతను రాజకీయాల్లోకి తీసుకువచ్చి కొత్త నాయకత్వాన్ని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని గవ్వల భరత్ కుమార్ పేర్కొన్నారు. ఈ నియామకంతో తెలంగాణలో నేషనల్ పీపుల్స్ పార్టీకి మరింత బలం చేకూరుతుందని పార్టీ నేతలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# కేసు కొట్టివేసినా సీబీఐ అప్పీల్... రాజకీయ కక్ష సాధింపే లక్ష్యం: కప్పాటి పాండురంగారెడ్డి

**– కవితపై ఆధారాలు లేవని కోర్టు చెప్పినా హైకోర్టులో అప్పీల్ డ్రామా**



**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్12:-**రంగారెడ్డి జిల్లా: రాజకీయ కక్ష సాధింపులో భాగంగా కల్వకుంట్ల కవిత పై మోపిన కేసుల్లో సీబీఐ వ్యవహారం చిల్లర రాజకీయంగా మారిందని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఆయన విలేఖరులకు విడుదల చేసిన ప్రకటనలో పలు అంశాలను ప్రస్తావించారు. మూడేళ్లపాటు సాగిన విచారణ అనంతరం కవిత పై ఎలాంటి స్పష్టమైన ఆధారాలు లేవని పేర్కొంటూ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు కేసును కొట్టివేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా తప్పుడు విచారణ జరిపిన సీబీఐ అధికారులపైనా విచారణ జరపాలని కోర్టు ఆదేశించడం ఆ సంస్థకు చెంపపెట్టు వంటిదని ఆయన వ్యాఖ్యానించారు. గతంలో కవిత ఫోన్లు ధ్వంసం చేశారని సీబీఐ ప్రచారం చేసినప్పటికీ, ఆమె స్వయంగా కోర్టుకు ఫోన్లు సమర్పించడంతో ఆ ఆరోపణలు తప్పుడు అని తేలిపోయాయని పాండురంగారెడ్డి పేర్కొన్నారు. కేంద్ర పాలకుల మెప్పు కోసం దర్యాప్తు సంస్థలు రాజకీయ ప్రేరణతో వ్యవహరిస్తున్నాయనే అనుమానం ఈ ఘటనలతో స్పష్టమవుతోందన్నారు. ఇక చిన్న నోటీసులకే ఢిల్లీ నుంచి అధికారులు రావడం, పెద్ద ఎత్తున ఖర్చులు చేయడం ద్వారా ప్రజా ధనాన్ని వృథా చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఇది కేవలం మీడియాలో హడావుడి సృష్టించేందుకు చేస్తున్న ప్రయత్నమేనని పేర్కొన్నారు.
గతంలో జస్టిస్ బి.ఆర్. గవాయి చేసిన వ్యాఖ్యలు సీబీఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థల పనితీరుకు అద్దం పట్టాయని పాండు రంగారెడ్డి అన్నారు. మూడేళ్లపాటు వందల మందిని విచారించినా ట్రయల్ కోర్టులో నిలవని ఆధారాలు హైకోర్టు లేదా సుప్రీంకోర్టులో నిలుస్తాయని భావించడం భ్రమేనని ఆయన అన్నారు. కేసు కోర్టు పరిధిలో ఉన్నందున మరింత వ్యాఖ్యానించలేమని చెప్పిన ఆయన, చివరికి ధర్మమే గెలుస్తుందని, కవిత నిష్కళంక నాయకురాలిగా మరోసారి నిరూపితమవుతారని ధీమా వ్యక్తం చేశారు

# ఫార్మా సిటీ భూసేకరణ, కోర్టు కేసులపై సమీక్ష

**– అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో అధికారుల సమావేశం**

**– గ్రామాల వారీగా రికార్డులు, సరిహద్దు కంచెల పురోగతిపై చర్చ**







**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్12:-**ఫార్మా సిటీ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, కోర్టు కేసులు రికార్డుల అమలు పరిస్థితులపై గురువారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ౨+××జ ఈఓ, జెడ్ఎం, కందుకూరు ఇబ్రహీంపట్నం ఆర్డీఓలు, ఇరిగేషన్ శాఖ, విద్యుత్ శాఖ అధికారులు సంబంధిత పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. సమావేశంలో ముఖ్యంగా ౨+ూజ (ఫార్మా సిటీ) ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలను విభాగాల వారీగా పరిశీలించారు. ౫ూ== అథారిటీ పరిధిలో ఉన్న కేసుల సంఖ్య, హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు, ఇతర సివిల్ కోర్టుల్లో ఉన్న వివాదాలపై అధికారులు వివరాలు సమర్పించారు. అలాగే సివిల్ కేసుల కారణంగా పెండింగ్‌లో ఉన్న భూసేకరణ అవార్డుల స్థితిని కూడా సమీక్షించారు. ఇప్పటికే భూసేకరణ మొత్తాన్ని పంపిణీ చేసినప్పటికీ భౌతిక స్వాధీనం జరగని భూములపై ప్రత్యేకంగా చర్చించారు. ఆ భూములకు సంబంధించిన కేసుల సంఖ్య, విస్తీర్ణం వంటి వివరాలను అధికారులు తెలియజేశారు.
అదనంగా గ్రామాల వారీగా రికార్డుల అమలు పరిస్థితిని పరిశీలించారు. ౨+××జ పేరుతో దీంఖ భారతిలో మంజూరైన భూముల పరిధి, అమలు చేసిన విస్తీర్ణం వంటి అంశాలను అధికారులు వివరించారు.
ఇక గ్రామాల వారీగా సరిహద్దు కంచె నిర్మాణ పనుల పురోగతిని కూడా సమీక్షించారు. మొత్తం కిలోమీటర్లలో పూర్తయిన కిలోమీటర్లు, ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులు మరియు వాటి కారణాలపై అధికారులు వివరాలు అందించారు.
సమావేశంలో పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించి, ఫార్మా సిటీ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.

# మద్యం మత్తులో ప్రమాదం... మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య

**– తుర్కాయాంజల్ వద్ద ప్రమాదం కేసు నమోదు అనంతరం ఇంటి నుంచి వెళ్లిపోయిన నిందితుడు**

**– కొట్రా గ్రామ శివారులో చెట్టుకు ఉరివేసుకొని మృతి**





**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చి12:-**రంగారెడ్డి జిల్లా ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. మద్యం మత్తులో జరిగిన రోడ్డు ప్రమాదం కారణంగా తీవ్ర మనస్తాపానికి గురైన ఓ యువకుడు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, తుర్కాయాంజల్ జనచైతన్య కాలనీకి చెందిన ఎరకుల బాలకృష్ణ (28) ఈ నెల 8వ తేదీ రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో మద్యం సేవించి 076502 నంబర్ గల వాహనాన్ని అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి తుర్కాయాంజల్ వద్ద బావర్చి హోటల్ సమీపంలో ఒక మోటార్ సైకిల్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న మనోజ్, మంజునాథ్ అనే ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై మార్చి 9న ఆదిబట్ల పోలీస్ స్టేషన్‌లో ఎస్.ఐ సైదయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం మార్చి 10న నిందితుడు బాలకృష్ణ పోలీస్ స్టేషన్‌కు హాజరుకాగా, కేసుకు సంబంధించిన నోటీసు అందజేశారు. అయితే ప్రమాదం తన వల్ల జరిగిందనే భావనతో తీవ్ర మనస్తాపానికి గురైన బాలకృష్ణ మార్చి 11న మధ్యాహ్నం సమయంలో "నేను చనిపోతున్నాను" అని చెప్పి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. అనంతరం ఫోన్ కాల్స్‌కు స్పందించకపోవడంతో అతని భార్య శ్రావణి 100 కాల్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో అదే రోజు సాయంత్రం సుమారు 5.30 గంటలకు మిస్సింగ్ కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. తదుపరి విచారణలో మార్చి 12న ఉదయం సుమారు 8.30 గంటలకు కొట్రా గ్రామ శివారులో శ్రీశైలం హైవే పక్కన ఉన్న చెట్టు కు బాలకృష్ణ ఉరివేసుకొని మృతి చెందినట్లు అతని తండ్రి బాలరాజు పోలీసులకు సమా చారం అందించారు. సమా చారం అందుకున్న వెంటనే ఆదిబట్ల పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ బి. రవికుమార్ సిబ్బ ందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వ హించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టు మార్టం కోసం తరలించి, తరువాత కుటుంబ సభ్యులకు అప్ప గించారు.
ప్రాథమిక విచారణలో మద్యం మత్తులో ప్రమాదం కలిగించాననే మనస్తాపంతో బాలకృష్ణ ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

# పదవన్నది సంపాదనకోసం కాదు ప్రజా సేవ కోసం





**మణిపూర్ :**ఆర్థికంగా ఇబ్బంది లేకపోయినా చాలామంది పార్లమెంటేరియన్లు జీతాలు వదులుకునేందుకు ఆసక్తి చూపడం లేదు. కానీ ప్రస్తుతం 18వ లోక్‌సభలో మొత్తం 543 మంది ఎంపీలలో కేవలం ఇద్దరే తమ జీతభత్యాలను వదులుకున్నారని ద్వారా వెల్లడైంది.
హర్యానాకు చెందిన దీజ్పీ ఎంపీ నవీన్ జిందాల్ తన జీతంతో పాటు అన్ని అలవెన్సులను కూడా వదులుకున్నారు. మరోవైపు మణిపూర్ కాంగ్రెస్ ఎంపీ అంగోమ్చా బిమోల్ అకోయిజామ్ కూడా తన వేతనాన్ని స్వీకరించలేదు. పదవి అనేది సంపాదన కోసం కాదు... ప్రజాసేవ కోసం అని ఈ ఇద్దరు ఎంపీలు తమ నిర్ణయంతో నిరూపించారు.

# (99) రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బాలాపూర్ తహశీల్దార్ కార్యాలయ తనిఖీ

**– రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సిబ్బందికి సూచనలు చేసిన అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి**





**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్12:-(బాలాపూర్):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన (99) రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రజాపాలనలో ప్రగతి ప్రణాళిక కార్యక్రమం భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి గురువారం బాలాపూర్ తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించిన ఆయన, కార్యాలయ సిబ్బందితో మాట్లాడి రోజువారీ పరిపాలనా పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం రికార్డ్ కీపర్‌తో కలిసి రికార్డ్ రూమ్‌ను సమగ్రంగా పరిశీలించి భూ రికార్డులు, పత్రాల భద్రత, నిర్వహణ విధానాలపై సూచనలు ఇచ్చారు. ప్రజలకు సంబంధించిన పత్రాలు సక్రమంగా భద్రపరచడం, అవసరమైనప్పుడు త్వరగా అందుబాటులో ఉండేలా రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా సేవలు అందించాలన్నారు. ఈ తనిఖీలో సంబంధిత శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇరాన్ ఇజ్రాయెల్ ఉద్రిక్తతల నేపథ్యంలో అప్రమత్తం

**– జిల్లాలో ఎల్‌పీజీ స్టాక్ సమృద్ధిగా ఉంది**

**– ఎల్‌పీజీ డీలర్లతో సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్ రెవెన్యూ చంద్రా రెడ్డి**






**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్12:-** ఇరాన్ ఇజ్రాయెల్ అమెరికా మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడుతున్న భయాం దోళనల నేపథ్యంలో జిల్లా పరిపాలన అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి జిల్లాలోని అన్ని ఎల్‌పీజీ డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్ సరఫరా పరిస్థితి, నిల్వలు, సరఫరా వ్యవస్థపై సమగ్రంగా చర్చించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరానికి అనుగుణంగా తగినంత ఎల్‌పీజీ స్టాక్‌ను నిల్వ ఉంచుకోవాలని అన్ని డీలర్లకు సూచించారు. జిల్లాలో ఎల్‌పీజీ స్టాక్‌కు ఎలాంటి కొరత లేదని, ప్రజలు అనవసరంగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. సరఫరా వ్యవస్థ సక్రమంగా కొనసాగుతుందని, అవసరమైన చర్యలు తీసుకునేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రజలు గ్యాస్ సిలిండర్లను అవ సరానికి మించిన స్థాయిలో నిల్వ చేసుకోవద్దని, అధికారిక డీలర్ల ద్వారానే సరఫరా పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా పరిపాలన కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు

# వివాహ వేడుకల్లో పాల్గొన్న టీఎస్ఆర్డీసీ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి

**– నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు**



**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్12:-** తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎస్ఆర్డీసీ) ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి పలు వివాహ మహోత్సవాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధూవరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో నిండాలని ఆకాంక్షించారు. వివాహ వేడుకలకు హాజరైన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఆయన ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటీసీ బింగి దాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోలిపురం వెంకట్రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

## వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**– రంగారెడ్డి జిల్లాలో పలు శుభకార్యాలకు హాజరై ప్రజలతో కలిసిన మాజీ మంత్రి**



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్12:–రంగారెడ్డి జిల్లా పరిధిలో జరిగిన పలు వివాహాది శుభకార్యాలలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. వివాహ వేడుకలకు హాజరైన ఆమె నూతన వధూవరులను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి ఆనందాన్ని పం చు కున్నారు. స్థానిక ప్రజలు, అభిమానులు ఆమెకు స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. కా ర్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జక్కిడి రఘువీర్ రెడ్డి


**– నూతన వధూవరులకు ఆశీర్వాదాలు ఆనందభరిత దాంపత్య జీవితం ఉండాలని ఆకాంక్ష**



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్12:–ఎల్.బి.నగర్ పరిధిలో జరిగిన పలు వివాహ వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జక్కిడి రఘువీర్ రెడ్డి హాజరయ్యారు. వివాహ కార్యక్రమాల్లో పాల్గొని నూతన వధూవరులను కలసి వారికి హృదయపూర్వక ఆశీర్వాదాలు అందజేశారు. ఈ సందర్భంగా నూతన దంపతులు ఆయురారోగ్యాలతో, ఆనందంగా, సుఖసంతోషాలతో నిండిన దాంపత్య జీవితాన్ని గడపాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యులతో కలిసి ఫోటోలు దిగుతూ నూతన జంటలకు మంగళాశాసనాలు అం దించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా జర్పుల దశరథ్ నాయక్ మృతుని కుటుంబానికి తక్షణ ఆర్థిక సాయం

**– రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.5,000 సహాయం అందజేత**





(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చి12:–కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలోని గుర్లకుంట తండాకు చెందిన వాంకు డోవత్ దోళి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించారు. ఆయన కుటుంబం నిరుపేద స్థితిలో ఉందని తెలుసుకున్న రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ స్వయంగా మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన దశరథ్ నాయక్, తన రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. అలాగే భవిష్యత్తులో కూడా ఏ విధమైన సహాయం అవసరమైనా తమ ట్రస్ట్ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. దశరథ్ నాయక్ అందించిన సహాయానికి మృతుని కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, గిరిజన రాష్ట్ర నాయకులు హనుమా నాయక్, వార్డు సభ్యుడు రవి నాయక్, మాజీ డైరెక్టర్ లయక్ అలీ, నాయకులు సోమ్లా, మోహన్, రవి, మునిష్, హెచ్ఆర్ మహేష్, శీను, జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



హైదరాబాద్, మార్చి 12 : జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అక్క జన్మదినం సందర్భంగా గురువారం బర్కత్ పుర విక్రమ్ నగర్ లోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు గుమ్మడి క్రాంతి ఆధ్వర్యంలో అభిమానులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో శేఖర్, కార్తీక్, ఓంకార్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో సేవాదళ్ పరిశీలన

**– విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్**
**– పాఠశాల వసతులు, మధ్యాహ్న భోజనం నాణ్యతపై విద్యార్థులు, ఉపాధ్యాయులతో చర్చ**



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్12:–మెడ్చల్––మల్కాజ్‌గిరి జిల్లా ఉప్పల్ మండలం కొత్తపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (5వ తరగతి నుండి 10వ తరగతి వరకు)ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ సందర్శించారు. ఆయన ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థుల పరిస్థితులు, వసతులు మరియు మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన సమయానికి పాఠశాలకు చేరుకున్న మిద్దెల జితేందర్ విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారికి అందిస్తున్న ఆహారం నాణ్యత గురించి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడిన సందర్భంగా వారు పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులు లేవని, అన్ని వసతులు చక్కగా ఉన్నాయని తెలిపారు. మధ్యాహ్న భోజనం పౌష్టికాహారంతో అందిస్తున్నారని, ఉపాధ్యాయులు పాఠాలు అర్థమయ్యేలా బోధిస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు పరీక్షలకు బాగా సిద్ధమవుతున్నామని తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశమై విద్యార్థుల విద్యాభ్యాసం, వసతులు, నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. అలాగే మధ్యాహ్న భోజనం అందిస్తున్న ఆయమ్మలను కలిసి పిల్లల బాగోగులపై సమాచారం సేకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు కేతిరెడ్డి శకుంతలారెడ్డి, రాష్ట్ర సెక్రటరీ ప్రసన్న గౌడ్, సేవాతల్లి రంగారెడ్డి జిల్లా సెక్రటరీ దివ్య, ఎల్బీనగర్ డివిజన్ నాయకురాలు రాధిక పాల్గొన్నారు.

## వెలుగుమట్ల భూ బాధితులకు అండగా నిరాహార దీక్ష చేపట్టిన కల్వకుంట్ల కవిత

**– దీక్షకు సంఘీభావం తెలిపిన మల్లోజు శ్రీనివాస చారి**



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్12:–ఖమ్మం జిల్లా కేంద్రంలోని వెలుగుమట్లలో భూదాన్ భూ బాధితులకు మద్దతుగా అంబేద్కర్ భవన్ వద్ద తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపట్టిన నిరాహార దీక్షకు రంగారెడ్డి జిల్లా,యాచారం మండలం,మాల్ గ్రామానికి చెందిన మల్లోజు శ్రీనివాస చారి సంఘీభావం తెలిపారు. డీఎస్పీ అధ్యక్షుడు విశారదన్ మహరాజ్ తో కలిసి సోమవారం రాత్రి ఆమె దీక్ష ప్రారంభించిన విషయం విదితమే. ప్రభుత్వ చర్యల వల్ల సుమారు 600 ఇళ్లు బుల్డోజర్లతో కూల్చివేయబడగా దాదాపు 2 వేల మంది ఒక్కరాత్రిలోనే నిరాశ్రయులయ్యారని ఈ సందర్భంగా శ్రీనివాస చారి తెలిపారు. బాధితుల్లో అధికంగా సమాజంలోని బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలే ఉన్నాయని పేర్కొన్నారు.
ఈ నిరాహార దీక్షలో అమరవీరుల ఆశయ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొర్ర సాయి రామ్,
తెలంగాణ జాగృతి రాష్ట్ర
కార్యదర్శి అజయ్,రవి కుమార్,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నెట్‌ఫ్లిక్స్ విస్తరణకు హైదరాబాద్‌లో భారీ అవకాశాలు

**– భారత్ ఫ్యూచర్ సిటీలో స్థలం కేటాయిస్తాం: సీఎం ఏ. రేవంత్ రెడ్డి**
**– ముంబై తర్వాత దేశంలో రెండో అతిపెద్ద**
**– నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియో ప్రారంభం**
**– యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్ రంగాలకు హైదరాబాద్ కొత్త కేంద్రం**





(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్12:–ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్‌ను ప్రపంచ వినోద రంగానికి కేంద్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. నెట్‌ఫ్లిక్స్ సంస్థ విస్తరణ కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీలో అవసరమైన స్థలం కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ప్రపంచంలోని ఫార్చ్యూన్––500 కంపెనీలు తమ కార్యకలాపాలను హైదరాబాద్ నుంచే నిర్వహించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. ముంబై తర్వాత దేశంలో రెండో అతిపెద్ద నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోను ముఖ్యమంత్రి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో కలిసి ప్రారంభించారు. ఈ స్టూడియో ప్రారంభంతో యానిమేషన్, దృశ్య ప్రభావాలు, గేమింగ్, కామిక్స్ రంగాల్లో హైదరాబాద్‌కు విప్లవాత్మకమైన అవకాశాలు ఏర్పడనున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఒకప్పుడు నలుపు–తెలుపు సినిమాల నుంచి టెక్నోకలర్, అక్కడి నుంచి ఈస్ట్‌మన్ కలర్, తర్వాత 70 ఎం.ఎం., డాల్బీ వంటి సాంకేతిక పరిజ్ఞానాల వరకు వినోద రంగం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. టాలీవుడ్, బాలీవుడ్ మాత్రమే కాకుండా హాలీవుడ్ కూడా హైదరాబాద్‌కు రావాలని తమ ఆకాంక్ష అని చెప్పారు. 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, పెట్టుబడులకు పూర్తి రక్షణ కల్పిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులకు ప్రతిభ, కంటెంట్ అందిస్తున్న నెట్‌ఫ్లిక్స్‌తో కలిసి హైదరాబాద్ ప్రపంచ స్థాయి వినోద కేంద్రంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. డీవీడీలను అద్దెకు ఇచ్చే స్థాయి నుంచి ఓటీటీ రంగంలో ప్రపంచ నాయకత్వ సంస్థగా ఎదిగిన నెట్‌ఫ్లిక్స్ ఇప్పుడు క్రీడా ప్రసారాలపై కూడా దృష్టి పెట్టిందని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కూడా క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ స్పోర్ట్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐలైన్ స్టూడియో ప్రధాన కార్యనిర్వాహణ అధికారి జెఫ్ షపిరో, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్ జాజు, సినీ నటుడు
మరియు నిర్మాత రాణా దగ్గుబాటి, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు తో పాటు నెట్‌ఫ్లిక్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముస్లింల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**– ఏదులాపురంలో ఘనంగా ఇఫ్తార్ విందు...**
**రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి**






(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్12:–ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, ప్రతి ముస్లిం కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న మస్జిద్ ఏ ఉమర్ మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణ, భక్తిభావం, మానవత్వానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ముస్లిం మైనార్టీల రక్షణకు, వారి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మైనార్టీ సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ, ముస్లిం సమాజం అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ఇఫ్తార్ విందులో స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, నాయకులు మరియు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

## సోమాజిగూడలో రంజాన్ సరుకుల కిట్ల పంపిణీ

**- ముస్లిం మహిళలకు స్వయంగా అందజేసిన కేటీఆర్**
**- మాజీ శాసన మండలి సభ్యుడు సలీం ఆధ్వర్యంలో కార్యక్రమం**




**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్12:-**హైదరాబాద్‌లోని సోమాజిగూడలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన సరుకుల కిట్ల పంపిణీ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ రామారావు పాల్గొన్నారు. మాజీ శాసన మండలి సభ్యుడు సలీం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేటీఆర్ ముస్లిం మహిళలకు స్వయంగా సరుకుల కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా రంజాన్ నెలలో పేద అవసరమైన కుటుంబాలకు సహాయం అందించడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. సమాజంలోని ప్రతి వర్గానికి సహకారం అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యుడు దాసోజు శ్రవణ్ , మాజీ శాసన మండలి సభ్యుడు కర్ణ ప్రభాకర్ తో పాటు పలువురు భారత రాష్ట్ర సమితి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ అవసరమైన కుటుంబాలకు సరుకుల కిట్లను పంపిణీ చేశారు.

## పదవ తరగతి విద్యార్థులు సబ్జెక్టుకే ప్రాధాన్యతనివ్వాలి

**- ప్రముఖ సైకాలజిస్ట్ శ్యాంప్రసాద్**




**తెల్కపల్లి, మార్చి 12 ( హైదరాబాద్ ఎస్టేట్ ):**తెలకపల్లి పదవ తరగతి పరీక్షలకు ప్రిపేరయ్యే విద్యార్థులు మార్కుల కన్నా సబ్జెక్టుకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రముఖ సైకాలజిస్ట్ శ్యాం ప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సిద్ధార్థ మోడల్ స్కూల్లో పదో తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ పార్టీ సందర్భంగా ఆయన ముఖ్యఅ తిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సాధ్యమైనంత వరకు ప్రశాంతంగా ఉండాలని చదివిన దానిని పరీక్షలలో ప్రజెంటేషన్ చేసే విధంగా సన్నద్ధం కావాలన్నారు. బట్టి విధానాన్ని మానుకొని సబ్జెక్టు పై అవగాహన పెంచుకోవాలని ఆయన అన్నారు. ప్రస్తుత పరీక్షలలో సబ్జెక్టుల మధ్య నాలుగైదు రోజులు చదువుకునే అవకాశం ఉందన్నారు. అలాంటి అవకాశాన్ని ఎక్కడ నిర్లక్ష్యం చేయకుండా కొనసాగించాలని ఆయన సూచించారు. అనంతరం ప్రిపరేషన్ విద్యార్థులకు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యాయులు రాములు సతీష్ గౌడ్, ఆంజనేయులు, మల్లేష్, బీంసాగర్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా ఉచిత కంటి పరీక్షలు

**-'గిఫ్ట్ హర్ క్లియర్ విజన్' ప్రచారం ప్రారంభించిన డా.అగర్వాల్స్ ఐ హాస్పిటల్**

**విజయవాడ, మార్చి 12 :** డా.అగర్వాల్స్ ఐ హాస్పిటల్ దేశ వ్యాప్తంగా మహిళలకు ఉచిత కంటి పరీక్షలు, కన్సల్టేషన్‌లు అందించేందుకు 'గిఫ్ట్ హర్ క్లియర్ విజన్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆసుపత్రి ప్రతినిధులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విజయవాడ హిస్పిటల్ డి.ఎం.పి.కన్సల్టెంట్ ఆప్తాల్మాలజిస్ట్ డాక్టర్ శ్రావణి మాట్లాడుతూ దేశంలోని 280కి పైగా ఐ హాస్పిటల్స్, విజన్ కేర్ సెంటర్ల ద్వారా సుమారు పది లక్షల మహిళలకు ఉచిత కంటి పరీక్షలు అందించడమే ఈ కార్యక్రమ లక్ష్యం అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2026 సందర్భంగా ప్రారంభించిన ఈ కార్యక్ర మంలో ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ముఖ్యమైన మహిళకు ఉచిత కంటి పరీక్ష చేయించేందుకు ప్రతిజ్ఞ చేయాలని కోరారు. ఇందుకోసం ఫోన్ : 9003888444 నంబర్‌కు కాల్ చేస్తే సమీపంలోని డా.అగర్వాల్స్ ఐ హాస్పిటల్ కేంద్రంలో మార్చి 8 నుంచి 31 మధ్య ప్రాధాన్యతతో ఉచిత కంటి పరీక్ష అపాయింట్‌మెంట్‌ను బుక్ చేస్తారని తెలిపారు.

## మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చిన బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు గారు

**మిర్యాలగూడ :**మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు, 14వ వార్డు, 38వ వార్డులలో ఇటీవల మరణించిన వారి కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే శ్రీ భాస్కర్ రావు గారు సందర్శించి పరామ ర్శించా రు. ఈ సందర్భంగా మృతులకు పూలదండలు సమర్పించి నివాళు లర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు కుటుం బానికి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు కార్యకర్తలు
మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పిల్లల్లో విద్య పట్ల ఆసక్తి పెంపొందేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలి : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు...

**జగద్గిరిగుట్ట :**ఈరోజు 126 – జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్ట లోని ఇన్ఫాంట్ జీసస్ స్కూల్ లో ప్రీ ప్రైమరీ గ్రేడ్ విద్యార్థులకు నిర్వహించిన "గ్రాడ్యుయేషన్ డే" కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....పిల్లల్లో విద్య పట్ల ఆసక్తి పెంపొందేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వారికి కొంత సమయాన్ని కేటాయిస్తూ ఉన్నట్లయితే వారికి తల్లిదండ్రులకు మధ్య సంబంధం, క్రమశిక్షణ, మంచి వాతావరణం మరింత పెంపొంది వారి భవిష్యత్తు ఉజ్వలంగా పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ ఫాదర్ ఏరువ బాల సుధీర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, సీనియర్ నాయకులు ఎండి.ఆజం, బ్రహ్మానంద్ చారి, ఇందిరా గౌడ్, మెట్ల శ్రీను, ఖయూమ్, కోల శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేటలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం

**- ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ మానవహారం**

**అశ్వారావుపేట, మార్చి 12 :** పట్టణంలో మారకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు పోలీ సులు విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్య క్రమంలో భాగంగా తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యార్థులు, యువతకు మారకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ ఫోర్స్ డీఎస్పీ బుచ్చయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా యువతలో డ్రగ్స్ వినియోగం పెరుగుతున్నది ఆందోళనకరమని అన్నారు. ఒకసారి డ్రగ్స్ అలవాటు పడితే ఆ అలవాటును విడిచిపెట్టడం చాలా కష్టమవుతుందని, మొదట వినోదం లేదా ఒత్తిడి తగ్గించుకోవడం కోసం తీసుకునే డ్రగ్స్ తరువాత జీవితాన్ని పూర్తిగా నాశనం చేసే స్థాయికి తీసుకె ళ్తాయని ఆయన హెచ్చరించారు. డ్రగ్స్‌కు బానిసైన వ్యక్తి మొదట కుటుంబ సభ్యులు, స్నేహితుల నుండి దూరమ వుతాడని, తరువాత మానసికంగా, శారీరకంగా తీవ్ర నష్టాలను ఎదుర్కొంటాడని వివరించారు. అలాంటి అలవాట్లు పెరుగుతూ పోతే చదువు, ఉద్యోగం, కుటుంబ జీవితం అన్నీ దెబ్బతిం టాయని, చివరికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని దొంగతనాలు, నేరాలకు పాల్పడే పరిస్థితి ఏర్పడు తుందని ఆయన తెలిపారు. డ్రగ్స్ సేవించడం వలన వ్యక్తి విచక్షణ కోల్పోయి అనాలోచిత




చర్యలకు పాల్పడే ప్రమాదం ఉందని, కొన్నిసార్లు హత్యలు, ఆత్మహత్యలు వంటి తీవ్రమైన సంఘటనలకు కూడా దారి తీస్తున్నాయని డీఎస్పీ బుచ్చయ్య విద్యార్థులకు వివరించారు. అందుకే యువత ముందుగానే అప్రమత్తంగా ఉండి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.
ఈ సందర్భంగా సబ్ ఇన్‌స్పెక్టర్ యయాతి రాజ్ మాట్లాడుతూ, కొంతమంది ధనికులు మరియు సినీ రంగానికి చెందిన వ్యక్తులు తమ ఒత్తిడిని తగ్గించుకోవడానికి స్వల్పంగా డ్రగ్స్ వినియోగించడం ప్రారంభించారని, అదే తరువాత మహమ్మారి లా మారి సమాజంలో వ్యాప్తి చెందుతోందని తెలిపారు. ఈ అల వాటు పట్టణాలకు మాత్రమే పరిమితం కాకుండా పల్లెలకు కూడా చేరుకుని కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉండేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా జాగ్రత్తగా పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లల ప్రవర్తనలో మార్పులు గమనించిన వెంటనే వారిని సరిదిద్దే ందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి డ్రగ్స్ వ్యాప్తిని అరికట్టేందుకు పోలీసులకు సహకరించాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమం అనంతరం ఈగల్ ఫోర్స్ అధికారులు, అశ్వారావుపేట పోలీసులు, ఎక్సైజ్ మరియు రెవెన్యూ శాఖ సిబ్బంది, స్థానిక ప్రజలు, విద్యార్థులు కలిసి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్ వ్యతిరేక ప్లకార్డులు పట్టుకుని "డ్రగ్స్‌కు నో చెప్పండి", "యువతే దేశ భవిష్యత్తు", "డ్రగ్స్‌కు దూరంగా ఉండండి -- ఆరోగ్యంగా జీవించండి" వంటి నినాదాలు చేస్తూ ర్యాలీ సాగింది.
ర్యాలీ అనంతరం అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ కూడలి వద్ద విద్యార్థులు, అధికారులు కలిసి మానవహారం ఏర్పాటుచేసి డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సం కల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈగల్ ఫోర్స్ డీఎస్పీ బుచ్చయ్య, సబ్ ఇన్‌స్పెక్టర్ యయాతి
రాజ్, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజలు, విద్యార్థులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పని లేకపోతే మేము ఎట్లా బతకాలి

**- ఎండాకాలంలో ఉపాధి పని లేకుండా చేయాలని చూస్తున్న మోడీ సర్కార్ మా పొట్ట కొడుతున్న ప్రభుత్వం**


**బూర్గంపాడు, మార్చి 12 :**మండల పరిధిలోని మోతే పట్టి నగర్ లో ఉపాధి పని చేస్తున్న ఉపాధి కార్మికుల్ని సందర్శించిన బూర్గంపాడు వ్యకస మండల కమిటీ ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రశీ లో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి పనిని పేరు మార్చు టమే కాకుండా ఉపాధి పని పేదలకి లేకుండా చేయాలనే ఆలోచనతో పని పైన విపరీతమైన భారాలు మోపిన సర్కార్ ఆ విధంగా మీరు పని చేస్తేనే మస్టర్ ఉంటుందని ఆదేశాలు ఇవ్వటం వల్ల ఉపాధి కార్మికులు పని చేయలేని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో 10% ఖర్చు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం 90 శాతం ఖర్చు పెట్టాలని చట్టాలు ఘోషిస్తున్నాయి కానీ కొత్త విబి జీ



రామోజీ పేరుతో ఉపాధి పని లేకుండా చేయాలనే దురుద్దేశంతో మోడీ సర్కార్ 40% రాష్ట్రాలపై భారం మోపారు 60 శాతమే ఇస్తామని చెబుతుంది అంతేకాదు 125 రోజులు పని కల్పిస్తున్నామని ప్రభుత్వం సంకలు కొట్టుకు ంటుంది కానీ బడ్జెట్లో నిధులు లేవు ఈ పనిని పూర్తిగా తీసేసే కుట్రతో భాగంగా ఉపాధి కార్మికులందరూ ఈ దేశంలో ఈ రాష్ట్రంలో ఏకం కావలసిన అవసరం ఉంది ఉపాధి పని గ్రా మాలలో జీవిస్తున్న వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న పనిని కూడా లేకుండా చేయాలని లేని వాటిని యాపు లు ద్వారా చాక్లెట్ ద్వారా పనిని చూపిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు . డౌన్లోడ్ కాకపోయినా ఇంటర్ నెట్ రాకపోయినా మధ్యాహ్నం రెండు గంటల దాకా ఎర్రటి ఎండలో ఉండాల్సిన అవసరం వస్తుందని చెబుతున్నారు
మీరంతా ఈ రకంగా చేస్తేనే తప్ప లేకపోతే మీకు ఏమి ఉం డదు అని చెబుతున్న అధికారులు అంతేకాదు మనిషి కనులు గుడ్లల్లో ఉన్న పొరలు క్లారిటీగా కనపడకపోతే ఆ గ్రూపు సభ్యు లందరికీ మస్టార్ ఉండదు డబ్బులు రావు ఇప్పటికే చాలా మంది కంటి చూపు సక్రమశీ లేదని పనిలో నుంచి తొల గిస్తున్నారు. ప్రజా వ్యతిరేకమైన విధానాలని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉపాధి కార్మికులతో పోరా టాలు ఉద్యమాలు చేయక తప్పదని కేంద్ర ప్రభు త్వాన్ని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో వ్యకస మం డల అధ్యక్షులు అబిదా, గుమ్మడి మంగా తుమ్మల గురు స్వా మి, బోద నాగేశ్వరావు, తుమ్మల నాగయ్య, దుర్గ .సింధు .జ యశ్రీ ,శిరీష ,శ్రీ విజయ, సత్తపురి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

## టాయిలెట్‌లో ఎక్కువ సేపు కూర్చుని ఫోన్ చూస్తే అంతే..


టాయిలెట్‌లో కూర్చుని మొబైల్‌లో స్క్రోల్ చేయడం ఇప్పుడు చాలా మందికి అలవాటుగా మారిందని చెప్పవచ్చు. పెద్దలలో సుమారు 66% మంది టాయిలెట్‌లో కూర్చుని వార్తలు చూడటం లేదా సోషల్ మీడియా బ్రౌజ్ చేయడం చేస్తూ ఉంటారు. ఈ ఆధునిక అలవాటు కారణంగా చాలా మంది టాయి లెట్‌లో ఎక్కువసేపు కూర్చుంటున్నారు. ఇది వారి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇలా ఎక్కువసేపు కూర్చుని మొబైల్ ఉపయోగించడం వల్ల పెద్దప్రేగు దగ్గర ఉన్న రక్తనాళాలు ఉబ్బిపోయి పైల్స్ (హెమరాయిడ్స్) సమస్య వచ్చే అవకాశం ఉందని ఇవి అంతర్గతంగా లేదా బయట వైపు కూడా రావచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు. మన దేశంలో సుమారు 4 కోట్ల మందికి పైగా పైల్స్ సమస్యతో బాధపడుతున్నారు. ప్రతి సంవత్సరం సుమారు 10 లక్షల కేసులు కొత్తగా గుర్తించబడుతున్నాయి. టాయిలెట్‌లో ఎక్కువ సేపు గడిపితే.. పైల్స్ సమస్యతో బాధపడే వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతుందని, టాయిలెట్ లో ఎక్కువ సమయం కూర్చోవడం



కూడా ఇందుకు ఒక కారణమని నిపుణులు చెబుతున్నారు. అసలు టాయిలెట్‌లో కూర్చుని ఎక్కువ సమయం మొబైల్ వాడటం వల్ల పైల్స్ ఎందుకు వస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం. ూబఎశ్రీఅఎ ూఅఎతీఖతీఎ శీట ూఎఅవఅఎవ ూఅవ లో ప్రచురితమైన ఒక కొత్త అధ్యయనం ప్రకారం, టాయిలెట్‌లో మొబైల్ స్క్రోల్ చేయడం వల్ల పైల్స్ వచ్చే ప్రమాదం 46% వరకు పెరుగుతుంది. దీని వల్ల నొప్పి, దురద, రక్తస్రావం కూడా రావచ్చు. హెమరాయిడ్స్ అనేవి పెద్దప్రేగు లేదా మలద్వారం వద్ద ఉన్న రక్తనాళాలు ఉబ్బిపోవడం వల్ల వస్తాయి. టాయిలెట్‌లో ఎక్కువసేపు కూర్చోవడం వల్ల మలద్వారం దగ్గర ఒత్తిడి ఎక్కువగా పడుతుంది. దీని వల్ల అక్కడి రక్తనాళాలు విస్తరించి ఉబ్బిపోతాయి. కనెక్టివ్ టిష్యూ బలహీనపడుతుంది. మొబైల్ వాడటం వల్ల తెలియకుండా ఎక్కువ సమయం టాయిలెట్‌లో కూర్చుంటారు. దీని వల్ల మలద్వారంపై ఒత్తిడి పడి పైల్స్ వచ్చే అవకాశం పెరుగుతుంది. అంతేకాకుండా టాయిలెట్‌లో కూర్చొని మొబైల్ వాడటం వల్ల ఇతర అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉంటుందని నిపుణులు తెలియజేస్తున్నారు. 5 నిమిషాలకు మించి వద్దు..పరిశోధనల ప్రకారం సుమారు 37% మంది ఒకసారి టాయిలెట్‌కు వెళ్లినప్పుడు 5 నిమిషాల కంటే ఎక్కువసేపు కూర్చుంటారు. మొబైల్ సూచిస్తున్నారు.

## కోడిగుడ్లను ఎలా తింటే శరీరానికి అధిక మొత్తంలో పోషకాలు లభిస్తాయి.. వీటిని ఎలా తినాలి..

అత్యంత పోషకపరమైన ఆహారాల్లో గుడ్లు కూడా ఒకటి. వీటిని రోజూ వారి ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల శరీరానికి ఎంతో మేలు కలుగుతుంది. వీటిలో అనేక పోషకాలు ఉంటాయి కనుక వీటిని సంపూర్ణ ఆహారంగా చెప్పవచ్చు. గుడ్లు కంప్లీట్ ప్రోటీన్ గా పరిగణించబడతాయి. శరీరం స్వయంగా తయారు చేసుకోలేని తొమ్మిది ముఖ్యమైన అమైనో ఆమ్లాలు గుడ్డులో ఉంటాయి. కండరాల పునరుద్ధరణలో, పెరుగుదలలో, శరీర పనితీరుకు ఇవి ఎంతో సహాయపడతాయి. వీటితో పాటు గుడ్డులో విటమిన్ బి12, విటమిన్ డి, సెలీనియం, కొలిన్ వంటి ముఖ్యమైన పోషకాలు కూడా ఉంటాయి. బరువును నియంత్రించడంలో, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, కంటి ఆరోగ్యాన్ని కాపాడడంలో ఇవి ఎంతో సహాయపడతాయి. గుడ్డును వివిధ రూపాల్లో వండుకుని తీసుకుంటూ ఉంటారు. అయితే గుడ్లను వండే విధానం వాటి పోషక విలువలపై ప్రభావం చూపిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఉడకబెట్టి లేదా పోచింగ్ చేసి..గుడ్లను కొందరు పచ్చిగా తీసుకుంటారు. అయితే ఇలా తీసుకోవడానికి బదులుగా గుడ్లను వండి తీసుకోవడం వల్ల వీటిలో ఉండే ప్రోటీన్ సులభంగా జీర్ణమవుతుంది. అలాగే గుడ్డులో ఉండే బయోటిన్ అనే విటమిన్ ను శరీరం సులభంగా ఉపయోగించుకోగలుగుతుంది. గుడ్లను తక్కువ సమయం తక్కువ ఉష్ణోగ్రత మీద ఉడికించి తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే గుడ్లను ఉడకబెట్టడం లేదా పోచింగ్ చేయడం అత్యంత ఆరోగ్యకరమైన




పద్ధతుల్లో ఒకటి. గుడ్లను ఉడకబెట్టడం వల్ల నూనె, వెన్న వంటి వాటి అవసరం ఉండదు. దీంతో తక్కువ క్యాలరీలు, ఎక్కువ పోషకాలను తీసుకోగలుగుతారు. అలాగే తక్కువ ఉష్ణోగ్రతలో వండడం వల్ల వేడి వల్ల నశించే పోషకాలు ఎక్కువగా నశించకుండా ఉంటాయి. కొలెస్ట్రాల్ ఆక్సిడేషన్ కూడా తగ్గుతుంది. ఆలివ్ ఆయిల్ మేలు..ఇక ఉడకబెట్టడంతో పాటు గుడ్లను స్క్రాంబుల్ చేసి కూడా తీసుకోవచ్చు. స్క్రాంబుల్ గుడ్లు కూడా ఆరోగ్యకరమైన ఎంపికల్లో ఒకటి. అయితే దీనిని తయారు చేసేటప్పుడు ఆలివ్ ఆయిల్ లేదా అవకాడో ఆయిల్ వంటి తక్కువ కొవ్వులు ఉన్న నూనెలను ఉపయోగించడం మంచిది. ఇందులో పాలకూర, క్యాప్సికం, టమాటా వంటి కూరగాయలు కలిపి తక్కువ ఉష్ణోగ్రత వద్ద వండి తీసుకోవడం వల్ల మరింత మేలు కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అదే విధంగా గుడ్లను ఎక్కువ సమయం ఎక్కువ ఉష్ణోగ్రత వద్ద వండడం మంచిది కాదని ఇలా వండడం వల్ల హానికరమైన సంయోగాలు ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు తెలియజేస్తున్నారు. అలాగే గుడ్డులో ఉండే పోషకాలను ఎక్కువ మొత్తంలో పొందడానికి వారు కొన్ని సూచనలను కూడా చేస్తున్నారు. కూరగాయలతో కలిపి అయితే..ఎల్లప్పుడూ తాజా లేదా ఆర్గానిక్ గుడ్లను మాత్రమే ఎంచుకోవాలి. తాజా గుడ్లల్లో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. అలాగే వీటిని పాలకూర, టమాటా, క్యాప్సికం వంటి ఫైబర్ ఎక్కువగా ఉండే కూరగాయలతో కలిపి తీసుకోవడం మంచిది. గుడ్డులోని పోషకాలు ఎక్కువగా పచ్చసొనలోనే ఉంటాయి. కనుక గరిష్ట ప్రయోజనాల కోసం పచ్చసొనను తీసుకోవడం మంచిది. గుడ్డును ఎక్కువ వేడి వద్ద ఎక్కువ సమయం ఉడికించడం వల్ల విటమిన్ డి సుమారు 61 శాతం తగ్గుతుంది. కనుక వీటిని తక్కువ ఉష్ణోగ్రత వద్ద ఉడికించడం మంచిది. గుడ్డు ఆరోగ్యానికి మేలు చేసేదే అయినప్పటికీ వీటిని మితంగా తీసుకోవడం మంచిది. ఆరోగ్యంగా ఉండే వ్యక్తులు రోజుకు ఒక గుడ్డు తినడం సురక్షితం అని నిపుణులు తెలియజేస్తున్నారు. ఈ విధంగా తగిన సూచనలను పాటిస్తూ గుడ్లను తీసుకోవడం వల్ల వాటి వల్ల కలిగే ప్రయోజనాలను అధిక మొత్తంలో పొందవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# జమ్ముకశ్మీర్ మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లాపై హత్యాయత్నం

**జమ్ముకశ్మీర్ :** మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా ప్రాణాపాయం నుంచి తృటిలో తప్పించుకున్నారు. ఆయనతో పాటు జమ్ముకశ్మీర్ డిప్యూటీ సీఎం సురీందర్ ఛౌదరి కూడా అన్నారు. జమ్ములోని ఓ వివాహ వేడుకకు హాజరై తిరిగి వెళ్తుండగా వారిపై కాల్పులు జరిగాయి. భద్రతా సిబ్బంది అప్రమత్తతతో ఇద్దరు వీవీఐపీలు సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదని అధికారులు తెలిపారు. మరోవైపు భద్రతా వైఫల్యం కారణంగా ఈ ఘటన జరిగినట్లు జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. బుధవారం జమ్ములోని గ్రేటర్ కైలాష్ ప్రాంతంలో ఉన్న రాయల్ పార్క్‌లో జరిగిన నేషనల్ కాన్ఫరెన్స్ నేత కుమార్తె పెళ్లికి ఫరూక్ అబ్దుల్లా హాజరయ్యారు. ఆయనతో పాటు జమ్ముకశ్మీర్ డిప్యూటీ సీఎం సురీందర్ ఛౌదరీ, ముఖ్యమంత్రి సలహాదారుడు ఉన్నారు. కార్యక్రమం ముగించుకుని బయటకు వస్తున్న సమయంలో ఓ వ్యక్తి వెనక నుంచి ఫరూక్?పై పాయింట్ రేంజ్‌లో తుపాకీతో కాల్చేందుకు ప్రయత్నించాడు. అయితే అక్కడ భద్రతా విధుల్లో ఉన్న ఒక ఇన్‌స్పెక్టర్, సబ్‌ఇన్‌స్పెక్టర్ వెంటనే స్పందించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు ఒక రౌండ్ కాల్పులు జరిపినప్పటికీ ఎవరూ గాయపడలేదు. ఘటన తర్వాత భద్రతా సిబ్బంది ఫరూక్? అబ్దుల్లాను వెంటనే సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఘటనకు సంబంధించిన దృశ్యాలు కూడా వెలుగులోకి వచ్చాయి. 20 ఏళ్లుగా ఫరూక్ అబ్దుల్లాను



చంపాలని ప్లాన్నిందితుడు జమ్ములోని పురాణీ మండీ ప్రాంతానికి చెందిన కమల్ సింగ్? (63)గా పోలీసులు గుర్తించారు. అతడు గత 20 ఏళ్లుగా ఫరూక్ అబ్దుల్లాను చంపాలని కుట్ర చేస్తున్నట్లు విచారణలో తెలిపాడు. నిందితుడి వద్ద ఉన్న లైసెన్స్ గన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఘటన సమయంలో నిందితుడు కమల్ సింగ్ మద్యం మత్తులో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో ఉగ్రవాద సంబంధం లేదని ప్రాథమికంగా గుర్తించినట్లు చెప్పారు. అయితే ఈ ఘటన తర్వాత ఫరూక్ అబ్దుల్లా ఇంటి వద్ద భద్రతను పెంచినట్లు జమ్ము సౌత్ పోలీసు సూపరింటెండెంట్ అజయ్ శర్మ తెలిపారు. దేవుని దయతో తృటిలో తప్పింది : ఒమర్ అబ్దుల్లాతన తండ్రిపై జరిగిన హత్యాయత్నంపై జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆందోళన వ్యక్తం చేశారు. జడ్ ప్లస్ కేటగిరీ రక్షణలో ఉన్న వ్యక్తికి ఇంత దగ్గరగా దుండగుడు ఎలా రాగలిగారని ఆయన ప్రశ్నించారు. దేవుని దయతో తన తండ్రి తృటిలో ప్రమాదం నుంచి బయటపడ్డారని చెప్పారు. ఆ సమయంలో ఉపముఖ్యమంత్రి సురీందర్ చౌదరీ, ఇతర నేతలు కూడా ఉన్నారని చెప్పారు. భద్రతలో భారీ లోపంఈ ఘటనపై ఉప ముఖ్యమంత్రి సురిందర్ చౌధరీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ సీఎం, ఉప ముఖ్యమంత్రి, సీఎం సలహాదారు ఉన్న కార్యక్రమంలో ఒక వ్యక్తి తుపాకీతో లోపలికి రావడం చాలా పెద్ద భద్రతా లోపమని అన్నారు. ఖండించిన రాజకీయన నేతలుజమ్ముకశ్మీర్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తారిఖ్ హమీద్ కర్రా ఈ ఘటనపై ఆందోళ వ్యక్తం చేస్తూ భద్రతా వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తారు. జమ్ములో పెళ్లి వేడుక సందర్భంగా ఫరూక్ అబ్దుల్లా, సురీందర్ ఛౌదరీపై కాల్పులు జరిపిన ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. ఇలాంటి హింసాత్మక ఘటనలు చాలా ఆందోళన కలిగిస్తున్నాయని, దానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. పీపుల్స్? కాన్ఫరెన్స్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే సజాద్? లోన్ ఈ ఘటనను ఖండించారు. దేవుని దయతో వారు సురక్షితంగా బయటపడ్డారని అన్నారు. నేషనల్ కాన్ఫరెన్స్ ఎంపీ అగా రుహుల్లా మెహ్దీ కూడా ఈ ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

## మహారాష్ట్ర అసెంబ్లీకి బాంబు బెదిరింపు.. భారీ భద్రత మధ్య సమావేశాలు



**ముంబై, మార్చి 12:** మహారాష్ట్ర అసెంబ్లీకి బాంబు బెదిరింపులు రావటంతో తీవ్ర కలకలం చెలరేగింది. ముంబైలోని విధాన్ భవన్‌లో బాంబు పెట్టామంటూ గుర్తు తెలియని దుండగులు గురువారం ఉదయం అధికారులకు మెయిల్ పెట్టారు. మెయిల్ నేపథ్యంలో అధికారులు అప్రమత్తం అయ్యారు. బాంబ్ స్క్వాడ్ బృందాన్ని రంగంలోకి దింపారు. అసెంబ్లీలోని వారిని దూరంగా పంపించేశారు. బాంబ్ స్క్వాడ్‌తో పాటు పోలీసులు కూడా తనిఖీలు నిర్వహించారు. అసెంబ్లీలో ఎలాంటి బాంబు లేదని తేలింది. దర్యాప్తు అధికారులు బెదిరింపులకు పాల్పడ్డ వారికోసం అన్వేషిస్తున్నారు. బాంబు బెదిరింపుల నేపథ్యంలో అసెంబ్లీలో సెక్యూరిటీ కట్టుదిట్టం అయింది. మీడియా, అసెంబ్లీ సిబ్బంది, సాధారణ జనానికి అధికారులు అనుమతి ఇచ్చారు. ఉదయం 11 గంటలకు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. భారీ భద్రత మధ్య ఈ రోజు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. ఇక, సైబర్ సెల్ అధికారులు ఆ మెయిల్ ఎక్కడినుంచి వచ్చిందన్న దానిపై దృష్టి సారించారు. ఫోరెన్సిక్ నిపుణులు డిజిటల్ ఫుట్ ప్రింట్స్ కోసం వెతుకుతున్నారు. ఇక, ఈ సంఘటనపై మహారాష్ట్రం హోం మంత్రి పంకజ్ మాట్లాడుతూ.. 'గురువారం ఉదయం 6.27 గంటలకు బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. విధాన్ భవన్‌తో పాటు, బాంబే స్టాక్ ఎక్స్చేంజ్, హైకోర్టుకు కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి. ప్రాథమిక దర్యాప్తులో ఆ మెయిల్ ఫేక్ అని తేలింది. అధికారులు మెయిల్ పంపిన వ్యక్తిని పట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు' అని తెలిపారు.

## మా పిల్లలకు విషం ఇస్తున్నారు



**బెంగళూరు:** కేసీ వ్యాలి మురుగునీరు మూడోవిడత శుద్ధీకరణ చేయకుండానే కోలారు చెరువులకు విడుదల చేసి విషం నింపుతున్నారంటూ రంగు మారిన నీటి బాటిల్‌తో జేడీఎస్ ఎమ్మెల్యే మంజునాథ్( నిరసన తెలిపారు. శాసనసభలో ఎమ్మెల్యే వ్యాఖ్యలతో బీజేపీ, కాంగ్రెస్ సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ముళబాగిలు జేడీఎస్ ఎమ్మెల్యే సమృద్ధి మంజునాథ్ రంగుమారిన నీటి బాటిల్‌ను సభలో ప్రదర్శించారు. బెంగళూరు మురుగనీటిని సంస్కరించి కోలారు, చిక్కబళ్ళాపుర చెరువులకు కోరమంగల-చల్లఘట్ట (కేసీ) వ్యాలీ పథకం గురించి చర్చకు కారణమైంది. ప్రశ్నోత్తర వేళ రెండు చేతులలో తలా ఒక బాటిల్‌ను ప్రదర్శించారు. ఒక చేతిలో బెంగళూరుకు ఇస్తున్న కావేరి నీరు, మరొక చేతిలో కోలారు ప్రజలకు ఇస్తున్న కేసీ వ్యాలీ నీరు అంటూ చిన్ననీటి పారుదలశాఖ మంత్రి ఎన్ఎ?స భోసరాజుకు చూపించారు. మీకు చేతులెత్తి విన్నవించుకుంటున్నా, మీరు మాకు భద్ర లేదా కావేరి నీరు ఇవ్వడం లేదు, మురుగునీరు ఇస్తున్నారు, దీన్ని మూడో విడత శుద్ధీకరణ కూడా చేసి ఇవ్వండి, లేకుంటే మా పిల్లలకు విషం ఇచ్చినట్టు అవుతుంది. కోలారు, చిక్కబళ్లాపురల నుంచి కాంగటగ్రకు 8మంది ఎమ్మెల్యేలు ఇచ్చారు. మీరు ఆ ప్రజలకు మోసం చేయవద్దని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై మంత్రి బోసరాజు స్పందిస్తూ ఈ ప్రాంతంలో భూగర్భజలాలు 1200 అడుగులకు పడిపోవడంతో అనివార్యంగా ఈ పథకాన్ని అమలు చేశామని, ప్రస్తుతం 250-300 అడుగులకు నీరు లభిస్తోందన్నారు. ఐఐఎ?సీ నుంచి పరీక్షలు జరుగుతున్నాయని, ఈ నీటి నుంచి కలిగే దుష్ప్రభావాలపై ఇంకా సమాచారం లేదన్నారు. ఈ నేపథ్యంలో మూడో దశ శుద్ధీకరణ ప్రస్తావన ప్రభుత్వం వద్ద లేదన్నారు. సమృద్ధి మంజునాథ్ రెండు బాటిళ్లతో నీరు తెచ్చారని, ఏ బాటిల్‌లోని నీరు ఏదో .మంత్రి కృష్ణబైరేగౌడ మాట్లాడుతూ శాస్త్రీయ చర్యలు ప్రకారం నీటిని శుద్ధీకరిస్తున్నామన్నారు. రాజకీయ కారణాలకు ఉత్తమ పనులకు అనవసరంగా మసి పూయరాదన్నారు. 2006లో భద్రా నుంచి నీరు తెస్తామని భూమిపూజ చేసినవారు ఏమీ చేయలేదన్నారు. ప్రస్తుతం అక్కడ భూగర్భజల సమస్య పరిష్కారమైందన్నారు. దీన్ని వివాదం చేయరాదన్నారు. ఒకవేళ సమస్య ఉంటే సైంటిఫిక్ ఇన్‌స్టిట్యూట్ నివేదిక ఇస్తే, ఆమేరకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. కేసీ వ్యాలీ, హెచ్ఎన్ వ్యాలీల నీటితో నిండిన చెరువులను వరల్డ్ బ్యాంకు, యునైటెడ్ నేషన్స్ సంస్థల ప్రతినిధులు పరిశీలించి ప్రశంసలు ఇచ్చారన్నారు. కేంద్రప్రభుత్వ పార్లమెంటరీ కమిటీ కూడా పరిశీలించి దేశవ్యాప్తంగా అమలు చేసేందుకు సిఫారసు చేసిందన్నారు. బసవరాజ్‌బొమ్మై దీన్ని అనుసరించారన్నారు. ఈ నేపథ్యంలో నిష్కారణంగా ఎక్కడో ఒక పంటకు పురుగు పట్టిందని, అందుకు కేసీ వ్యాలీ, హెచ్ఎన్ వ్యాలీ నీటి నాణ్యతే కారణమనడం సరికాదన్నారు. తాము శాస్త్రీయ విధానాలతోనే నీటి సరఫరా ప్రక్రియ చేపట్టామని స్పష్టం చేశారు.

# దేశంలో ఎల్పీజీ కొరత- శిర్డీలో ప్రసాదం తయారీపై ప్రభావం- పెళ్లిళ్లపై కూడా ఎఫెక్ట్

**శిర్డీ :** ఇరాన్ యుద్ధం వల్ల భారత్‌లో గ్యాస్ కొరత ఏర్పడింది. ఈ ప్రభావం దేశంలోని పలు దేవాలయాలు, పెళ్లిళ్లపై పడింది. దీంతో శిర్డీలోని సాయిబాబా ఆలయ అధికారులు భక్తుల కోసం ప్రసాదం సిద్ధం చేయడంపై ఆందోళన చెందుతున్నారు. ఎల్పీజీ కొరత దృష్ట్యా బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) క్యాంటీన్ సేవలను మరో రెండు రోజుల్లో మూసివేయనుంది. శిర్డీ ఆలయంలో గ్యాస్ కొరతశిర్డీ సాయిబాబా గుడిలోని ప్రసాదాలయంలో రోజూ 40,000 వేల మంది భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేస్తారు. ఈ ప్రసాదాన్ని సిద్ధం చేయడానికి అర టన్ను ఎల్పీజీ గ్యాస్ వినియోగం అవుతుంది. అయితే గ్యాస్ కొరత వార్తలు ఆలయ అధికారులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ప్రస్తుతం శిర్డీ సాయిబాబా సంస్థాన్‌లో 14రోజులపాటు ప్రసాదం తయారుచేయడానికి సరిపడా గ్యాస్ నిల్వలు ఉన్నాయి. అయితే ఇజ్రాయెల్, అమెరికా-ఇరాన్ యుద్ధం మరికొన్ని రోజులు కొనసాగితే మాత్రం శిర్డీ ఆలయంలో ఎల్పీజీ కొరత ఏర్పడే అవకాశం ఉంది. అప్పుడు ప్రసాదం చేయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయి. ఈనెల చివర్లో శ్రీరామనవమి పండగ జరగనుంది. అప్పుడు గుడిలో లడ్డూలు, బూందీల తయారీని ఆపేయాల్సి వస్తుందని శిర్డీ సాయిబాబా సంస్థాన్ అధికారులు భయపడుతున్నారు. 2009లో ప్రసాదాలయంలో రోజుకు 200 కిలోల ఎల్పీజీని ఆదా చేసే సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేశామని శిర్డీ సాయిబాబా సంస్థాన్ పరిపాలనా అధికారి అతుల్ బాగ్ చెప్పారు. దీని ద్వారా వచ్చే సౌర శక్తితో ప్రతిరోజు ఐదు టన్నుల బియ్యం, పప్పు వండుతున్నామని తెలిపారు. ఇంధన కొరత ఏర్పడే అవకాశాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ సౌర విద్యుత్ వ్యవస్థపై ప్రసాదాన్ని తయారుచేస్తున్నామని పేర్కొన్నారు. "మేము ఇప్పుడు 1.5 టన్నుల గ్యాస్ ఆదా చేస్తున్నాం. అలాగే ఎల్పీజీని నిల్వ చేయడానికి 10 టన్నుల సామర్థ్యం గల రెండు ట్యాంకులను ఏర్పాటు చేశాం. ఈ ట్యాంకులలో గరిష్ఠంగా 20,000 కిలోల గ్యాస్ నిల్వ చేయవచ్చు" అని అతుల్ బాగ్ స్పష్టం చేశారు. కలపను సిద్ధం చేస్తున్న దేవాలయాలుఅలాగే కర్ణాటకలోని పలు దేవాలయాలపై ఎల్పీజీ కొరత ప్రభావం పడింది. ఈ క్రమంలో ప్రసాదం తయారీకి కలపను నిల్వ చేస్తున్నాయి. ఇదే విషయంపై అఖిల కర్ణాటక హిందూ ఆలయ అర్చకుల సమాఖ్య అధ్యక్షుడు ఎంఎస్ వెంకటాచల్లయ్య స్పందించారు. కర్ణాటకలోని దేవాలయాలలో తక్షణ గ్యాస్ సంక్షోభం లేదన్నారు. "మా వద్ద ఒక వారానికి సరిపడా ఎల్పీజీ సిలిండర్ స్టాక్ ఉంది. అయితే గ్యాస్ కొరత తర్వాత కొనసాగితే భక్తులకు ప్రసాదం అందించడంలో సమస్యలు ఎదురవుతాయి. ఎల్పీజీ సంక్షోభాన్ని అధిగమించడానికి రాష్ట్రంలోని అనేక దేవాలయాలు కలపను నిల్వ చేయడం ప్రారంభి పెద్దగా ఆధారపడటం లేదు. ఎల్పీజీ సంక్షోభం మమ్మల్ని పెద్దగా ప్రభావితం చేయలేదు. మా వంటశాలలు స్టీమ్ ఆధారితమైనవి. అందుకే గ్యాస్‌ను చాలా తక్కువ మొత్తంలో వినియోగిస్తాం" అని అక్షయ పాత్ర ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ తెలిపారు. క్యాంటీన్‌పై గ్యాస్ కొరత ఎఫెక్ట్అలాగే ఎల్పీజీ కొరత బృహన్‌ముంబయి మున్సిపల్ కార్పొరేషన్‌ను (దీవీజ) తాకింది. బీఎంసీ క్యాంటీన్ సేవలను మరో రెండు రోజుల్లో మూసివేయనున్నారు. అలాగే వంట కోసం ఎలక్ట్రిక్ గ్రిల్‌ను ఉపయోగించడానికి అనుమతి కోరినట్లు బీఎంసీ క్యాంటీన్ మేనేజర్ ఈటీవీ భారత్‌కు వెల్లడించారు. "క్యాంటీన్‌లో ఉన్న గ్యాస్ స్టాక్ గురువారం వరకు మాత్రమే సరిపోతుంది. ఎల్పీజీ సిలిండర్ల కొరత కారణంగా ఇతర ప్రభుత్వ క్యాంటీన్లు కూడా మూతపడుతున్నాయి. కాబట్టి ఇతర ప్రభుత్వ క్యాంటీన్ల నుంచి ప్రజలు భోజనం కోసం మా బీఎంసీ క్యాంటీన్‌కు వస్తున్నారు. దీని కారణంగా రద్దీ పెరిగింది. ఈ సమస్యను కార్మిక శాఖకు నివేదించాం. గ్యాస్ అందుబాటులో లేకపోతే క్యాంటీన్‌లో ఎలక్ట్రిక్ గ్రిల్స్‌ను ఉపయోగించడానికి కూడా మేము అనుమతి కోరాం" అని బీఎంసీ క్యాంటీన్ మేనేజర్ తెలిపారు. మూతపడుతున్న రెస్టారెంట్లు!మరోవైపు, మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో ఎల్పీజీ సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్ జోరుగా జరుగుతుందని పోలీసులకు నివాసితులు ఫిర్యాదు చేస్తున్నారు. అలాగే రాష్ట్రంలోని అనేక రెస్టారెంట్లు ఆదివారం వరకు మూసివేయాలని నిర్ణయించాయి. ఎందుకంటే వారి వద్ద 30 శాతమే గ్యాస్ స్టాక్ ఉంది. అమరావతి జిల్లాలో అనేక హోటళ్ల యజమానులు తమ మెనూను గణనీయంగా తగ్గించాలని నిర్ణయించుకున్నారు. పెళ్లిళ్లపై ప్రభావంఎల్పీజీ కొరత ప్రభావం వివాహాలపై కూడా పడింది. గ్యాస్ కొరత ఏర్పడితే తాము గతంలో తీసుకున్న పెళ్లి క్యాటరింగ్ ఆర్డర్లను రద్దు చేసుకోవాల్సి వస్తుందని హోటళ్ల యజమానులు ఆందోళన చెందుతున్నారు. పింప్రి-చించ్వాడ్‌లో గ్యాస్ కొరత రాబోయే రెండు నెలల్లో జరిగే 10,000 వివాహాలను ప్రభావితం చేయనుంది. ఎందుకంటే ఏప్రిల్, మే నెలల్లో 30 శుభ ముహూర్తాలు ఉన్నాయి. ఈ కాలంలో అక్కడ సుమారు 10,000-12,000 వివాహాలు జరుగుతాయని అంచనా. అలాగే గ్యాస్ కొరత కారణంగా కొంతమంది క్యాటరర్లు ఇప్పటికే భోజనం ధరకు పెంచేశారు. ప్లేట్‌కు 10-20 శాతం ఎక్కువ వసూలు చేయడం ప్రారంభించారు. ఇది ఆటోమేటిక్‌గా పెళ్లి ఖర్చులను పెంచేస్తుంది. దీంతో పెళ్లిళ్లు చేసే మధ్యతరగతి ప్రజానీకం ఆందోళన చెందుతోంది.




# చమురు, ఎల్‌పీజీ సంక్షోభం లేదు- ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదు

**న్యూ ఢిల్లీ :**పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో రాబోయే రోజుల్లో పెట్రోల్, ఎల్?పీజీ కొరత ఏర్పడవచ్చునన్న వార్తలను ప్రధాని మోదీ ఖండించారు. ప్రజలు ఎవరూ భయాందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావాల్ని గమనిస్తున్నామని, భారతీయుల ప్రయోజాలకు అనుగుణంగానే ముందుకెళ్తామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇదివరకు ఎలాంటి పరిస్థితి తలెత్తినా ప్రజల ఆకాంక్షలకే ప్రాధాన్యమిస్తూ వచ్చామని, ఇప్పుడూ అదే చేస్తామని తేల్చి చెప్పా రు. తమిళనాడు తిరుచిరాపల్లిలో బహుళ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. నూతన ప్రాజెక్టులు తమిళనాడు యువతకు ఇంధన లభ్యత, కనెక్టివిటీని పెంచుతాయని, అలాగే, వేలాది మందికి ఉపాధిని కల్పిస్తాయని మోదీ పేర్కొన్నారు. తమి ళనాడు పర్యటనలో ఉన్న మోదీ అధికార డీఎంకేపై విమర్శలు గుప్పించారు. తమిళ ప్రజలు, ప్రతి కుటుంబం కోసం పనిచేసే ప్రభుత్వమే కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, కేవలం ఒకే కుటుంబం కోసం పనిచేసే ప్రభుత్వం కాదని మోదీ అన్నారు. రాష్ట్రంలో మార్పు తీసుకురావడం కేవలం ఎన్‌డీఏ వల్లనే సాధ్యమని ప్రజలు తెలుసుకున్నారని వ్యాఖ్యానించారు. 2021లో తమిళనాడు ప్రజలు డీఎంకేను అధికారంలోకి తీసుకొచ్చారని, కానీ వారు దానిని బాధ్యతగా తీసుకోవడానికి బదులుగా, ప్రజ లను మోసం చేశారని విమర్శించారు. అన్ని నదులు సము ద్రంలోకి వెళ్లినట్లే, తమిళనాడులోని అవినీతి డబ్బు అంతా ఒకే కుటుంబానికి వెళుతోందని డీఎంకేను లక్ష్యంగా చేసుకుని విమ ర్శలు గుప్పించారు.



2021లో తమిళనాడు ప్రజలు డీఎంకేకు అధికారమిచ్చారని, ఇందుకు బాధ్యత తీసుకోకుండా ప్రజల్ని వదిలేసి వారి కుటుంబానికే ప్రాధాన్యతనిస్తూ వెళ్తున్నారని ప్రధాని మోదీ దుయ్యబట్టారు. రాష్ట్రాన్ని ఏటీఎంలా మార్చుకున్నారని ధ్వజమెత్తారు. రెండు అమృత్‌భారత్ ఎక్స్‌ప్రెస్‌లు ప్రారంభంఎన్డీఏ సభకు ముందు తిరుచ్చిలోని రూ.5,655 కోట్ల విలువైన వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. నాగర్‌కోయిల్-చర్లపల్లి, పోదనూర్(కోయంబత్తూర్)-ధన్‌బాద్ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లు, తిరునెల్వేలి-మంగళూరు, రామేశ్వరం-మంగళూరు, మయిలాడుదురై-తిరువారూర్-కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, ఎల్.మురుగన్, తమిళనాడు రాష్ట్ర మంత్రి తంగం తెన్నరసు, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి, ఇతర కూటమి పార్టీల ముఖ్యనేతలు పాల్గొన్నారు. భారతీయులను సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చే బాధ్యత కేంద్రానిదే : మోదీఅంతకుముందు పశ్చిమాసియాలో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ఆయా దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు బాధితులతో నిరంతరం సంప్రదింపులు చేస్తూ వారికి సాయం చేస్తున్నాయని వెల్లడించారు. కేరళలో పర్యటించిన ప్రధాని, ఎర్నాకుళంలో 10 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కొచ్చి రిఫైనరీలో 5 వేల 500 కోట్లతో నిర్మించనున్న పాలీప్రొఫైలిన్ యూనిట్‌కు ప్రధాని శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన సభలో మాట్లాడిన ప్రధాని, పశ్చిమాసియాలో చిక్కుపోయిన భారతీయుల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఇదే సమయంలో యుద్ధం పేరుతో విమర్శలకు పాల్పడుతోందంటూ కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై కాంగ్రెస్ రాజకీయం చేస్తోందని దుయ్యబట్టారు. సంక్షోభంలో చిక్కుకున్న భారతీయులను తమ ప్రభుత్వం ఎప్పుడూ విడిచిపెట్టబోదని ప్రధాని స్పష్టం చేశారు. "గల్ఫ్‌లోని మిత్రదేశాల ప్రభుత్వాలు మన పౌరులను జాగ్రత్తగా చూసుకుంటున్నాయి. నేను ఆయా దేశాలకు ధన్యవాదాలు చెబుతున్నాను. ఆ దేశాల్లోని మన రాయబార కార్యాలయాలు, మిషన్లు వారికి నిరంతరం సహాయం అందిస్తున్నాయి. ఎవరికైనా ఆహారం కావాలన్నా, వైద్య సాయం కావాలన్నా, నివాసానికి సాయం కావాలన్నా, చట్టపరమైన సాయం కావాలన్నా అందిస్తున్నాం. కానీ ఇంతపెద్ద సంక్షోభంలో కూడా కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేయడం దురదృష్టకరం. మన ప్రజలు తీవ్ర సంక్షోభంలో చిక్కుకుపోతే ఈ వ్యక్తులు (కాంగ్రెస్ నేతలు) మోదీని తిట్టడానికి రీల్స్ చేస్తున్నారు." అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

## 'ఫరూఖ్ అబ్దుల్లాను 20 ఏళ్లుగా చంపాలనుకుంటున్నా'



**జమ్ముకశ్మీర్ :** మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అధ్యక్షుడు ఫరూఖ్ అబ్దుల్లా () పై బుధవారం హత్యాయత్నం జరిగింది. ఆయన ఓ పెళ్లి వేడుకలో పాల్గొని, వేదిక నుంచి తిరిగి వస్తుండగా ఓ దుండుగుడు ఆయనపై పాయింట్ బ్లాంక్ రేంజ్ నుంచి కాల్పులు జరిపేందుకు ప్రయత్నించాడు. కానీ వెంటనే సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తమై పక్కకు లాగడంతో బుల్లెట్ గురితప్పింది. తాను 20 ఏళ్లుగా ఫరూఖ్ అబ్దుల్లాను హత్య చేయాలనుకుంటున్నానని పోలీసుల దర్యాప్తులో దుండగుడు వెల్లడించడం గమనార్హం. ఘటనా స్థలంలోనే దుండగుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అతడు జమ్ములోని పురాని మండి ప్రాంతానికి చెందిన 63 ఏళ్ల కమల్ సింగ్ జమ్వాల్‌గా గుర్తించారు. పోలీసుల దర్యాప్తు సందర్భంగా నిందితుడు.. తాను 20 ఏళ్లుగా ఫరూఖ్ అబ్దుల్లాను చంపాలని చూస్తున్నానని చెప్పినట్లు వెల్లడించారు. 'నేను ఫరూఖ అబ్దుల్లాను చంపాలని 20 ఏళ్లుగా చూస్తున్నా. ఇప్పుడు నాకు ఆ అవకాశం దొరికంది. కానీ అతడు చావలేదు. అతడు బతికిపోయాడు' అని పోలీసులు దర్యాప్తులో నిందితుడు చెప్పాడు. ఎందుకు చంపాలనుకుంటున్నావని ప్రశ్నించగా నా వ్యక్తిగత కారణం ఉందని అన్నాడు. పిస్టల్ ఎవరిది అని ప్రశ్నించగా తనదే అని పేర్కొన్నాడు. బుధవారం పెళ్లికి హాజరైన ఫరూఖ్ అబ్దుల్లా.. జమ్ముకశ్మీర్ ఉప ముఖ్యమంత్రి సురిందర్ చౌధరి, ముఖ్యమంత్రి సలహాదారు నజీర్ అస్లాం వాని, ఇతర నేషనల్ కాన్ఫరెన్స్ నాయకులతో కలిసి వేదిక నుంచి తిరిగి వస్తుండగా కమల్ సింగ్ హత్యాయత్నం చేశాడు. ఫరూక్ అబ్దుల్లా మెడపై పిస్తోల్ గురిపెట్టాడు. వెంటనే అప్రమత్తమైన సెక్యూరిటీ అతడిని లాగేయడంతో బుల్లెట్ గురితప్పింది.

## లోక్‌సభ రూల్స్ ప్రకారమే నడుస్తుంది నేనెప్పుడూ ఆ నియమాలు ఉల్లంఘించలేదు


**న్యూ ఢిల్లీ :**దేశంలోని 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపమే లోక్‌సభ అని స్పీకర్ ఓం బిర్లా అన్నారు. ప్రతిపక్ష సభ్యులు పెట్టిన అవిశ్వాస తీర్మానం నిన్నటి సభలో వీగిపోయిన నేపథ్యంలో, గురువారం ఓం బిర్లా లోక్‌సభకు హాజరయ్యారు. తనపై పెట్టిన అవిశ్వాస తీర్మానంపై 12 గంటల పాటు చర్చ జరిగిందని, ఈ క్రమంలో తన ప్రవర్తనపై ప్రతిపక్షం ఆందోళన వ్యక్తం చేసిన అంశాన్ని స్పీకర్ ప్రస్తావించారు. తాను ఎల్లప్పుడూ సభ నిర్దేశించిన నియమ నిబంధనలు, విధానాలకు లోబడే విధులు నిర్వర్తించినట్టు తెలిపారు. ఇకపై కూడా తన విధులను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహిస్తానని పునరుద్ఘాటించారు. మంత్రి అయినా, ప్రతిపక్ష ఎంపీ అయినా, సభలోని ప్రతి ఒక్కరికీ నిబంధనల ప్రకారం మాట్లాడే హక్కు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. "సభలోని సభ్యులు సభా సంప్రదాయాలను బలోపేతం చేశారు. సభ గౌరవాన్ని పెంచారు. నాపై



నమ్మకం ఉంచినందుకు అందరికీ ధన్యవాదాలు చెబుతున్నాను. నా విధులను నిష్పక్షపాతంగా, న్యాయబద్ధంగా నిర్వహిస్తానని మీకు హామీ ఇస్తున్నాను."- ఓం బిర్లా, లోక్ సభ స్పీకర్అ ందరికీ ఆ హక్కు ఉంటుంది!కొంత మంది సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదన్న ఆరోపణలపై ఓం బిర్లా స్పందించారు. "ప్రతిపక్ష ఎంపీలకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని కొందరు సభ్యులు ఆరోపించారు. వాస్తవానికి మంత్రి అయినా లేదా ప్రతిపక్ష ఎంపీ అయినా, ఏ సభ్యుడైనా సరే, నిబంధనల ప్రకారం మాట్లాడే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని నేను స్పష్టం చేయా లని అనుకుంటున్నాను" అని బిర్లా పేర్కొన్నారు. సభా కార్యక్రమాలు సజావుగా జరగడానికి నిబంధనలు పాటించడం చాలా అవసరం అని ఓం బిర్లా అన్నారు. "సభ నిబంధనల ప్రకారమే నడుస్తుంది. ఉల్లంఘించలేదు. నిబంధనలు అనేవి సభ్యులందరికీ సమా నంగా వర్తిస్తాయి" అని ఆయన స్పష్టం చేశారు. ముందుగా నోటీసు ఇవ్వాల్సిందే!'ఏ అంశం మీదనైనా మాట్లాడాలని అనుకుంటే, ప్రధాన మంత్రైనా, మరెవరైనా ముందుగా నోటీసు ఇవ్వాలి. ఆ తర్వాతే వారికి అనుమతి లభిస్తుంది. కనుక ఈ సభలోని ఏ సభ్యునికి కూడా నిబంధనలకు విరుద్ధంగా, అనుమతి లేకుండా మాట్లాడే హక్కు ఉండదు' అని స్పీకర్ ఓం బిర్లా తేల్చిచెప్పారు.

## ఆ ముగ్గురినీ పక్కన పెట్టండి.. ఎన్‌సీఈఆర్‌టీ పుస్తక వివాదంపై సుప్రీం కోర్టు






**న్యూ ఢిల్లీ :**జాతీయ విద్యా పరిశోధనా శిక్షణ మండలి( ఎన్‌సీఈఆర్‌టీ) 8వ తరగతి సాంఘిక శాస్త్ర పాఠ్య పుస్తకంలో 'న్యాయ వ్యవస్థలో అవినీతి' పాఠ్యాంశాన్ని చేర్చేందుకు కారకులైన వారిపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ ముగ్గురు నిపుణులతో ఇకపై ఎలాంటి సంబంధాలు కొనసాగించొద్దని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. న్యాయ వ్యవస్థలో నెలకొన్న అవినీతి గురించి వివాదాస్పద అంశంగా పాఠ్యపుస్తకంలో చేర్చడంపై ఎన్‌సీఈఆర్‌టీ.. సర్వోన్నత న్యాయస్థానానికి బేషరతుగా క్షమాపణలు చెప్పడంతో పాటు ఆ పుస్తకాన్ని ఉపసంహరించుకున్న సంగతి తెలిసిందే.

Printed, Published & Owned by BATTU LAXMI NARAYANA ; Printed at BATTU PRINTERS, PLOT NO 30 ROAD NO 2, MADHRA NAGAR MANSURABAD LBNAGAR R R DIST , TELANGANA.
Published from BATTU.PUBLICATIONS, H.NO PLOT NO 30 ,ROAD NO 2, MADHRA NAGAR, MANSURABAD ,LBNAGAR, R R DIST. Editor: BATTU LAXMI NARAYANA, CELL:9951693876